@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
02 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
www.mivaartanews.com
TGBIL/25/A0512
సంపుటి : 02
సంచిక :90
పేజీలు : 12 వెల : 5/-




PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు

# రెండు డీఏలు



- ఉద్యోగులు, పింఛనర్లకు ప్రభుత్వం శుభవార్త
- 2 డీఏలు మంజూరు చేస్తూ కేబినెట్ ఆమోదం
- కరువు పరిస్థితులపై చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించాలి
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు
- త్వరలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఎరియర్స్‌ను వాయిదాల్లో చెల్లించాలని నిర్ణయం..
- డీఏలతో రాష్ట్ర ఖజానాపై 2,500 కోట్ల భారం..
- కరువు పరిస్థితులపై కేబినెట్ కీలక నిర్ణయాలు..

హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 నుంచి బకాయి ఉన్న డీఏలలో రెండు డీఏలను వెంటనే మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి బకాయి పడ్డ ఎరియర్స్‌ను వాయిదాల్లో చెల్లిస్తారు. దీంతో ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వంపై రూ.2500 కోట్ల భారం పడనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత తెలంగాణ సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. రాష్ట్రంలో ఈ వానాకాలంలో దాదాపు 17 శాతం వర్షపాతం లోటు ఉంది. నిన్నటితో రుతుపవనాల కాలం కూడా ముగిసింది. దాదాపు 235 మండలాల్లో తీవ్ర - మిగతా9లో



## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

## కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా

# దిగజారుతుంది

- హిందూ దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదు
- సీఎం రేవంత్ వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్
- అస్సాంకు చెందిన ప్రతిదిన్ అనే పత్రిక నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తప్పుబట్టారు
- శివుడు, శ్రీరాముడిని వేరు చేసి మాట్లాడాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు



హైదరాబాద్

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి శివుడు, శ్రీరాముడిని వేరు చేసి మాట్లాడుతున్నారని, అలాంటి మాటలు మాట్లాడాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. దిల్లీలో కిషన్? రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల అస్సాంకు చెందిన ప్రతిదిన్ అనే పత్రిక నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. హామీల గురించి అడిగితే కొత్త వివాదాలు తెరపైకి తెస్తున్నారని, లోక్?సభ విపక్ష నేత రాహుల్ గాంధీ మెప్పుకోసమే రేవంత్ రెడ్డి అలా మాట్లాడుతున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. హిందూ దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదని, హామీలు అమలు చేసి మంచి పాలన అందిస్తేనే ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకి వస్తుందని హితవు పలికారు. మతం, కులం, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటేనని, రాజకీయ - మిగతా9లో

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- లేదంటే జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనలు: దీప్కే వార్నింగ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను చేయాలని సీజేపీ డిమాండ్
- లేనిపక్షంలో నిరసనలు చేపడతామని హెచ్చరిక
- అక్టోబర్ 2 నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు





## ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు

- ఈసీపై రాహుల్ గాంధీ ప్రశ్నలు
- ఈసీపై మరోసారి రాహుల్ ప్రశ్నల వర్షం
- ఫారం- 6లో మార్పులు చేయాలని టీసీఎస్‌ను ఎవరు ఆదేశించారన్న రాహుల్
- దానిపై టీసీఎస్‌లో ఎవరు సంతకం చేశారని నిలదీసిన కాంగ్రెస్ అగ్రనేత



## కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది

- 174 మంది ప్రాణాలు కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు
- తీవ్రంగా గాయపడినా ప్రయాణికుల ప్రాణాల కోసం పోరాడిన పైలట్
- విమానాన్ని దారి మళ్లించి సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండింగ్
- పైలట్ ధైర్యాన్ని ప్రశంసించిన ట్రంప్

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు



- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చాం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈవో) సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసింది
- సర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో ఫామ్-6తో పాటు డిక్లరేషన్ తీసుకోవాలని ఈసీ ఆదేశాలు ఇచ్చింది

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై

# సస్పెన్స్



- వాటితో పాటు నిర్వహిస్తారా?.. ముందే నిర్వహిస్తారా?
- ఖైరతాబాద్ నియోజకవర్గ ఉపఎన్నికపై ఉత్కంఠ నెలకొంది
- ఓటర్ల తుది జాబితా ప్రకటించే వరకు ఉప ఎన్నికకు వెళ్లే పరిస్థితులు లేవని తెలుస్తోంది
- 2024 ఏప్రిల్ 23 నుంచి ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయింది.
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక నిర్వహించడంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆలోచన

హైదరాబాద్

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బై ఎలక్షన్‌పై కేంద్ర ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. 2024 ఏప్రిల్ 23 నుంచే ఖైరతాబాద్ నియోజకవర్గం ఖాళీగా ఉన్నట్లు ఇటీవల శాసనసభ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. శాసనసభ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయం అధికారులు తాజాగా లేఖ రాశారు. సాధారణంగా ఎక్కడైనా నియోజకవర్గం ఖాళీ అయితే 6 నెలల్లోగా బై ఎలక్షన్ నిర్వహించాల్సి ఉంటుంది. కానీ ఈ నియోజకవర్గ విషయంలో తలెత్తిన పరిణామాలతో ఇది సాంకేతికంగా రెండున్నర సంవత్సరాలుగా ఖాళీగా ఉంది. ఈ పరిస్థితుల్లో వెంటనే ఉప ఎన్నిక ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంటుంది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. వాటితో పాటే ఖైరతాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నిక జరపాలా? లేక ముందే నిర్వహించాలా? అనే అంశంపై అధికారులు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. - మిగతా9లో

## మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక

- 'ఎల్ నినో' ఎఫెక్ట్ ఎప్పటి వరకు ఉంటుందంటే?
- భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన
- అక్టోబరు 15 నుంచి 21 మధ్య దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు వచ్చే ఛాన్స్ ఉందని వెల్లడి
- మరో కొద్ది రోజుల్లో నైరుతి రుతుపవనాలు ముగియనున్నాయన్న ఐఎండీ



## సంపాదకీయం

# నష్ట నివారణా చర్యల్లో ఈసీ

ఎన్నికల ప్రధాన కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి 14 అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం బయటపడి తీవ్ర సంచలనం కలిగించాయి. దీంతో కాక్రోచ్ జనతా పార్టీ, విపక్షాలు ఆందోళనకు దిగడం, ఎన్నికల కమిషన్‌పై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఏర్పడడంతో ఎన్నికల కమిషన్ తన అప్రతిష్ఠను నివారించుకునే చర్యలు చేపట్టింది. కమిషనర్ల ఫిర్యాదులను కొంతవరకు అంగీకరించింది. ఇకపై సమావేశాలకు ముందే అజెండాను పంపుతామని, సమావేశాల తరువాత మినిట్స్ (నిర్ణయాల వివరాలను) అందజేస్తామని, తదితర వివరణలతోపాటు 'సర్' లో లోపాలు ఉన్నాయని పరోక్షంగా అంగీకరించింది. ఓటరు జాబితానుంచి ఎవరి పేరైనా తొలగించినట్టయితే వారిని తిరిగి జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లకు సూచించింది. అయితే 'పశ్చిమబెంగాల్‌లో న్యాయాధికారులు చేర్చిన ఓటర్లను తొలగించేందుకు 16.1లక్షల అప్పీళ్లను ఎవరు అనుమతించారు?' అని ఎన్నికల కమిషనర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు అడిగిన ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేదు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్?ఐఆర్) వ్యవహారంపై కాంగ్రెస్, ఎన్నికల సంఘం మధ్య వివాదం మరింత ముదురుతోంది. సర్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం ప్రకటించిన అరకొర చర్యలు సమస్యకు పరిష్కారం కాదని, ఇప్పటికే జరిగిన పరిణామాలపై నష్ట నివారణ ప్రయత్నమేనని (డ్యామేజ్ కంట్రోల్) కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. శుక్రవారం రాత్రి విడుదల చేసిన పత్రికా ప్రకటన తన తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికి చేసిన వృథా ప్రయత్నం అని స్పష్టం చేసింది. పాక్షికంగా చేసే దిద్దుబాటు చర్యల వల్ల లక్షలాది మంది ఓటర్ల హక్కులను కాలరాస్తున్నారని ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ విమర్శించారు. ఓటర్ల తొలగింపుపై ఈసీ అనుసరిస్తున్న విధానాలు పౌరుల ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగిస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘం ప్రతిపాదించిన చర్యలు- సర్ ప్రక్రియలో సమస్యలు ఉన్నాయనే విషయాన్ని పరోక్షంగా అంగీకరించినట్లేనని ఆయన అన్నారు. కొద్ది మంది ఓటర్లకు ఉపశమనం కలిగించేలా తీసుకుంటున్న చర్యలు- భారీ స్థాయిలో జరిగిన ఓటర్ల తొలగింపును సరిచేయలేవని వ్యాఖ్యానించారు.ఎన్నికల కమిషన్ జారీ చేసిన క్లారిఫికేషన్‌ను తోసిపుచ్చుతూ జైరాం రమేశ్ పలు అంశాల్ని లేవనెత్తారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ముప్పులో ఉన్న 5.43 కోట్ల మంది ఓటర్ల ఇళ్లకు బూత్ లెవెల్ అధికారులు (ఃబూ) వెళ్తారని ఎన్నికల సంఘం చెప్పడం విడ్డూరంగా ఉందని, మొదటి దశలోనే నిబంధనలు సరిగ్గా అమలు కాలేదని, అప్పుడే సరిగా జరగని ఇళ్ల సర్వేను మళ్లీ చేస్తామనడంలో అర్థమే లేదని విమర్శించారుజ్ఞానేశ్ కుమార్ నేతృత్వం లోని ఎన్నికల కమిషన్ 'సర్' ప్రక్రియ ద్వారా ముసాయిదా ఓటర్ల జాబితాలనుంచి 13కోట్లకు పైగా పేర్లను తొలగించింది.స్వయంగా అర్హులైన ఓటర్లను నమోదు చేయాల్సిన ప్రభుత్వ బాధ్యతను ఓటర్లపైనే మోపుతున్నారన్న విమర్శలు వచ్చాయి అంటే పేర్లను ముందుగా తొలగించి, తరువాత వాటిని ధ్రువీకరించే విధానం అమలైంది. తిరిగి ఓటర్ల జాబితాలో పేరు చేర్చుకోవడానికి ఓటర్లపై కఠినమైన, భారమైన నిబంధనలు విధిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా (సర్) రాజ్యాంగబద్ధమైనదా కాదా అనే విషయంపై సుప్రీం కోర్టు నెలల తరబడి నిర్ణయం తీసుకోకపోవడంతో కొన్ని లోపాలు చోటుచేసుకున్నాయి. చివరకు మే 27న కోర్టు తీర్పు ఇచ్చే సమయానికి బీహార్, పశ్చిమబెంగాల్, రెండో దశలోఉన్న ఇతర రాష్ట్రాల్లో 'సర్' ప్రక్రియ అప్పటికే ప్రారంభమై, వాస్తవ పరిస్థితిని మార్చేసింది. సుప్రీం కోర్టు తీర్పు ఎడిఎం జబల్‌పూర్ కేసులో ప్రభుత్వం పట్ల కోర్టు చూపిన విధేయతను గుర్తు చేసేలా ఉందన్న విమర్శలు తలెత్తాయి. 'సర్'ను ఆచరణలో ఎలా అమలు చేశారన్న దానికంటే సిద్ధాంతపరంగా ఎలా ఉండాలో కోర్టు చూసింది. అసాధారణమైన, నిర్దిష్టమైన సందర్భాల్లో మాత్రమే చేయాల్సిన ఓటర్ల జాబితా సవరణ నిబంధనను, రాష్ట్రవ్యాప్తంగా భారీస్థాయిలో సవరణ చేయడానికి అనుమతిగా భావించారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉన్నవారు అర్హులేనని నిరూపించాల్సిన అవసరం లేదని చెప్పినప్పటికీ, సర్ ద్వారా వారు మళ్లీ తమ అర్హతను నిరూపించుకోవలసి వచ్చింది. అలాగే 1995 నాటి సుప్రీం కోర్టు తీర్పులో ఓటర్ల జాబితాలో ఎవరి పేరునైనా తొలగించడానికి వ్యక్తిగత కారణం ఉండాలని వెల్లడించిన విషయాన్ని కూడా ఇప్పటి సుప్రీం కోర్టు తీర్పు పక్కన పెట్టిందని విమర్శలు వస్తున్నాయి. పశ్చిమబెంగాల్ లోని ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చిన అప్పీళ్లలో 90 శాతానికి పైగా, అసెంబ్లీ ఎన్నికలు జరిగిన కొన్ని నెలల తర్వాత తొలగించబడిన ఓటర్లను మళ్లీ ఓటర్ల జాబితాలో చేర్చారు. ఢిల్లీ లోని మూడోవంతు నియోజకవర్గాల్లో, ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల సంఖ్య 2025లో వాస్తవంగా ఓటు వేసిన వారికంటే తక్కువగా ఉంది. ఢిల్లీలో ఆగస్టు 31న విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో 97.5లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 31.6 లక్షల మందికి రెండు కారణాల కింద నోటీసులు జారీ చేశారు. ఒకటి ఓటరు వివరాలను సంబంధిత పాత రికార్డులతో సరిపోల్చలేకపోవడం, రెండోది తార్కిక వ్యత్యాసాలు. రెండోది.. ఓటరు వివరాల్లో కొన్ని అసంగతలు ఉండడం. దీంతో 31.6లక్షల మంది ఓటర్లు ఇఆర్‌ఒ, ఎఇఆర్‌ఒ కార్యాలయాలకు స్వయంగా వెళ్లాల్సి వస్తుందేమో అన్న ఆందోళన ఏర్పడింది. అయితే ఇప్పుడు ఎన్నికల కమిషన్ వెల్లడించిన వివరాల ప్రకారం బూత్‌లెవెల్ అధికారులు (బిఎల్‌ఒ) ఓటర్ల ఇళ్లకే వెళ్లి వివరాలను పరిశీలిస్తారు. అత్యవసరమైన, ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావలసి ఉంటుంది. అంటే పౌరుడు ఇబ్బందులు పడుతూ అధికారులను సంప్రదించాల్సిన పరిస్థితి లేకుండా సంస్థే పౌరుడు దగ్గరకు వెళ్లే విధానం అమలవుతుంది.అయితే ఈ పనిని కేవలం 14,000 మంది బూత్ లెవెల్ అధికారులు ఎలా నిర్వహిస్తారనేది ఆందోళన కలిగించే విషయం. రాత్రుళ్లు షెల్టర్లలో నివసించే వారు, కూలీలు, పేదలు, నిరాశ్రయులు, మొదలైన వారి వివరాల నమోదు కోసం తగిన హెల్ప్ డెస్కులు, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఎన్నికల కమిషన్ చెబుతోంది. మరి ఇది ఎలా అమలవుతుందో చూడాలి. మరో ముఖ్యమైన ఓటరు సమస్య ఫారం 6. ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునే ప్రతి పెద్దవారు ఈ ఫారమ్‌ను నింపాలి. ఆన్‌లైన ఫారమ్ 6 లో కొత్త ఓటర్లు తమ తల్లిదండ్రులు, లేదా తాతయ్య, అమ్మమ్మలు చివరి 'సర్'కు సంబంధించిన ఓటర్ల జాబితాలో ఉన్నారా? అన్నది ప్రకటించాలి. అయితే కొత్త ఓటర్లు ఎలాంటి డిక్లరేషన్ ఇవ్వకుండానే ఫారమ్ 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. అయితే 'సర్' ప్రక్రియలో ఇలాంటి నిబంధన ఉండకూడదన్న వాదన వస్తోంది. శనివారం ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో పెద్దగా మార్పేమీ కనిపించడం లేదు. ప్రభుత్వ ఆధిపత్యం చెలాయించలేని విధంగా ఉండే ఎంపిక కమిటీ ద్వారా ఎన్నికల కమిషన్‌ను పునర్వ్యవస్థీకరించాలి.

# నిధులిస్తూనే... కళ్లేలూ వేయాలి!



పునర్వినియోగానికి వీలైన అంతరిక్ష వాహక నౌకను (ఆర్‌ఎల్వీ) లేదా రాకెట్‌ను తయారు చేయడం అత్యంత క్లిష్టమైన, అదే సమయంలో అత్యంత వాంఛనీయమైన విషయం. అటువంటి పనికి అగ్ని కుల్ కాస్మోస్ అనే ప్రైవేటు అంతరిక్ష సంస్థ శ్రీకారం చుట్టింది. దానికయ్యే వ్యయంలో రూ. 200 కోట్లను పంచుకునేందుకు శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ (డీఎస్టీ) ఇటీవల ఆ సంస్థతో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. పరిశోధన--అభివృద్ధికి చెందిన నవీకరణ (ఆర్డీఐ) నిధి నుంచి డీఎస్టీ ఆ ద్రవ్యాన్ని అందించనుంది. ఈ టెక్నాలజీని అందిపుచ్చుకుంటే తయారీ, ప్రయోగ వ్యయాన్ని చాలావరకు తగ్గించుకోవచ్చు. అంతరిక్షంలో శకలాల బెడదను కూడా పనిలో పనిగా తగ్గించుకున్నట్లవుతుంది. ఈ విషయంలో చైనా, జపాన్ ముందడుగు వేసినట్లుగా ఇటీవల వార్తలు వచ్చిన నేపథ్యంలో, భారత్ కూడా ఆ దిశగా నడుం బిగించింది. పునర్వినియోగ రాకెట్ టెక్నాలజీని చైనా ఈ ఏడాది జూలైలో ప్రదర్శించింది. లాంగ్ మార్చ్ 10బి రాకెట్ ఒక ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టిన తర్వాత, ఆ రాకెట్‌కు చెందిన మొదటి దశను చైనా రికవర్ చేయగలిగింది. నియమిత వేగంతో సముద్రంలోని ఒక వేదికపై దిగేటట్లుగా ఆ రాకెట్‌కు రూపకల్పన చేశారు. దాంతో ఆర్బి టల్--క్లాస్ రాకెట్‌ను నిలువుగా దిగేటట్లు చేసిన ఘనతను, అమెరికా తర్వాత సాధించిన రెండవ దేశంగా చైనా అవతరించింది. ఎలాన్ మస్క్ నెలకొల్పిన స్పేస్ ఎక్స్ అటువంటి ల్యాండింగ్‌లను డజన్లకొద్దీ ప్రదర్శించి, అంతరిక్ష రవాణా ఖర్చును తగ్గించుకుంది. చైనా జెండా ఎగరేసిన కొద్ది రోజుల తర్వాత, తన ఆర్‌ఎల్వీ నమూనాను జపాన్ పరీక్షించింది. ఫ్రాన్స్, జర్మనీ అంతరిక్ష సంస్థ లతో కలసి జపాన్ అంతరిక్ష సంస్థ మిత్సుబిషి సంయుక్తగా ఆ ప్రోటోటైప్‌ను తయారు చేసి ప్రయోగించి చూసింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన ఆర్‌ఎల్వీ ప్రాజెక్టునకు 2012లో ఆమోదం లభించింది. అప్పటి నుంచి అటాన మస్ ల్యాండింగ్, సూపర్ సోనిక్ ఫ్లైట్, పవర్డ్ క్రూజ్ ఫ్లైట్ వంటి వివిధ టెక్నాలజీలను ఇస్రో అభివృద్ధి చేసి, ప్రయోగాల ద్వారా వాటిని మదింపు చేసింది. ఈ ఆర్‌ఎల్వీకి 2024లో పుష్పక్ అని పేరు పెట్టారు. అగ్నికుల్ సంస్థ రాకెట్‌ను అగ్నిబాణ్‌గా పిలుస్తున్నారు.

### ప్రైవేటుకు మద్దతు ఇస్తారు సరే...

ఇపుడు అగ్నికుల్‌కు రూ. 200 కోట్ల ఆర్థిక మద్దతు అందించేందుకు ముందుకు రావడం వల్ల, ప్రభుత్వానికి చెందిన ఒక పరిశోధన--అభివృద్ధి సంస్థతో ప్రత్యక్షంగా పోటీపడుతున్న ఒక ప్రైవేటు కంపెనీకి, బహుశా మొదటిసారిగా, ప్రభుత్వం చేదోడుగా నిలుస్తోందనే అభిప్రాయం కలుగవచ్చు. కానీ, ఇక్కడో సంగతి గుర్తుంచు కోవాలి. ఒక ప్రైవేటు సంస్థకు నిధులిస్తున్నంత మాత్రాన ఇస్రో ఆర్‌ఎల్వీ ప్రాజెక్టును ఆకలితో అలమటింటేటట్లు చేయడం కాదు. ఒక్కొక్క మైలురాయిని చేరుకుంటున్న కొద్దీ దానికి నిధులు అందు తూనే ఉంటాయి. పైగా, ఈ రెండు ఆర్‌ఎల్వీ ప్రాజెక్టులను సరి పోల్చడం సమంజసం కాదు. అవి రెండూ భిన్నమైన టెక్నాలజీ రూపాలను అనుసరిస్తున్నాయి. తుది వినియోగంలో కూడా తేడాలుండవచ్చు. అయినా, ఇస్రోకు చెందిన ఆర్‌ఎల్వీ ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని తగ్గించే అభిమతం లేదని ప్రభుత్వం స్పష్టం చేయడం మంచిది. ప్రైవేటుకు ద్వారాలు తెరవడంపై సైంటిస్టుల యూనియన్ల నుంచి ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో ఇది మరింత అవసరం. జాతీయ ప్రాధాన్యం కలిగిన డీప్ టెక్నాలజీ విభాగంలో రెండు సమాంతర ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం సమతూకంతోనే వ్యవహరిస్తూ ఉండవచ్చు. పెట్టుబడులను అమలు పరచే తీరు కూడా చాలా ముఖ్యం. ప్రభుత్వ నిధులను అంత పెద్ద యెత్తున అందుకుంటున్న ప్రైవేటు ప్రాజెక్టు అగ్నికుల్ ఒక్కటే కాదు. గణనీయంగా నిధులు అందించే మరో రెండు ఒప్పందాలపై కూడా ఇటీవల సంతకాలు జరిగాయి. బెంగళూరుకు చెందిన గెలాక్స్ ఐ స్పేస్ సొల్యూషన్స్‌కు రూ. 63.84 కోట్లు అందనున్నాయి. అది హై--రిజొల్యూషన్ ఇమేజింగ్ సామర్థ్యం కలిగిన మల్టీ--సెన్సర్ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేయనుంది. ఎయిర్ ట్యాక్సీగా ఉపయోగించదగిన చిన్న ఎలక్ట్రిక్ విమానాన్ని తయారు చేసేందుకు (అయ్యే మొత్తం రూ. 570 కోట్ల వ్యయంలో) యుబిఫ్లై టెక్నాలజీస్‌కు రూ. 285 కోట్లు ఇవ్వనున్నారు. ఇలాంటి ప్రాజెక్టులు చాలావాటికి ప్రభుత్వమిచ్చే నిధుల వాటా, వాటి మొత్తం వ్యయంలో దాదాపు 50 శాతం మేరకు లేదా అంతకుమించి ఉంటోంది. ఈక్విటీ రూపంలో ఈ నిధులు అందిస్తే కనుక, ఆ అంకుర సంస్థలలో ప్రభుత్వం మెజారిటీ వాటాదారు అవుతుంది. వాటి పాలనలోనూ దాని మాటకు విలువ ఉంటుంది. కానీ, ప్రభుత్వం వాటికిస్తున్న నిధులు ఐచ్ఛిక పరివర్తనీయ రుణ పత్రాల రూపంలో ఉంటున్నాయి. అంటే, ప్రభుత్వం ఆ ద్రవ్యాన్ని అప్పుగా ఇస్తోందన్నమాట. మున్ముందు దాన్ని ఈక్విటీగా మార్చు కుంటే మార్చుకోవచ్చు.

### వ్యాక్సీన్ కంపెనీల గుణపాఠం

రుణ రూపంలో ఆది మూలధనాన్ని ప్రభుత్వం సమకూర్చి నప్పటికీ, ప్రైవేటు కంపెనీలు సాదారణంగా వాటి ఇన్వెస్టర్లకు, వాటాదారులకు జవాబుదారీగా ఉంటాయి. ప్రభుత్వం మాట విని తీరాలన్న రూలేమీ లేదు. లాభాలు గడించేందుకు విలీనాలు, టెక్నా లజీ బదలాయింపులు వంటివాటికెళ్ళడం ప్రైవేటురంగంలో సాధారణం. ఇక్కడే చిక్కుంది. డీఎస్టీ సమకూర్చే ప్రజా నిధులతో ఒక వ్యూహాత్మక టెక్నాలజీని అభివృద్ధి చేసిన కంపెనీని రేపు ఏ బహుళజాతి కంపెనీయో లేదా అంతకన్నా పెద్ద ప్రత్యర్థి సంస్థో స్వాధీనం చేసుకుంటే, ప్రభుత్వ నిధులతో వ్యూహా త్మక సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడంలోని ప్రయోజనమే దెబ్బ తినవచ్చు. వ్యాక్సీన్ల తయారీలో 1990ల చివరలో ఇలాంటి పరిస్థితే ఉత్పన్నమైంది. ఇపుడు అగ్నికుల్, యుబిఫ్లైలకు డీఎస్టీకి చెందిన ఏ టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డు అయితే నిధులు ఇస్తోందో అదే బోర్డు, బహుళజాతి టీకా సరఫరాదారుల గుత్తాధిపత్యాన్ని బ్రేక్ చేసేందుకు, బయోటెక్ అంకుర సంస్థలకు నిధులు ఇచ్చింది. పరిశోధన--అభివృద్ధికి డీఎస్టీ ఉదారంగా ఇచ్చిన గ్రాంట్లతో రెండు భారతీయ కంపెనీలు హెపటైటిస్ వ్యాక్సీన్ ధరలను అంతర్జాతీయంగా విజయవంతంగా తగ్గించగలిగాయి. అయితే, ఆ తర్వాత, ఆ రెండు కంపెనీల్లో ఒకదానిని ఒక పోటీదాయక బహుళజాతి సంస్థ స్వాధీనం చేసుకుంది. డీఎస్టీకానీ, ప్రభుత్వంకానీ దాన్ని ఆపలేకపోయాయి. ఒక ముఖ్యమైన అవసరాన్ని తీర్చే సామర్థ్యాన్ని నిర్మించడంలో ప్రభుత్వ తోడ్పాటును అందుకున్న సంస్థ చివరకు ఒక బహుళజాతి వ్యాక్సీన్ కంపెనీ పరమైంది. డీప్ టెక్ రంగంలో మనం తిరిగి అలాంటి స్థితిలో చిక్కుకోకూడదు. ఏ ప్రైవేటు ప్రాజెక్టులకు నిధులు సమకూరుస్తున్నా ప్రభుత్వం తప్పనిసరిగా కొన్ని నియంత్రణలు చేతిలో పెట్టుకుని సమతుల్యతలను పాటించాలి. ఎందుకంటే, నిధుల స్థాయిలు, ఇమిడివున్న టెక్నాలజీల వ్యూహాత్మక ప్రాధాన్యం రెండింటిలోనూ పెడుతున్న పణం ఎక్కువగా ఉంది.

# అధికారం మారితే ప్రమాణం మారేనా?

ఎన్నికల సంఘం సాధారణ ప్రభుత్వ విభాగం కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 కింద ఎన్నికల నిర్వహణకు సర్వా ధికారం కలిగిన రాజ్యాంగ సంస్థ. అందువల్ల దాని నిర్ణయాలపై ప్రజలకు విశ్వాసం ఉండటం ప్రజాస్వామ్యానికి అత్యవసరం. ఇటీవల ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు కొన్ని నిర్ణయాలు, విధానాలపై అంతర్గతంగా అభ్యంతరాలు వ్యక్తం చేసి నట్లు వచ్చిన వార్తలను ఈ నేపథ్యంలోనే పరిశీలించాలి. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వెల్లడించిన వివరాల ప్రకారం, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి దాదాపు పది నెలల వ్యవధిలో అనేక సందర్భాల్లో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్), ఫారం--6, ఓటర్ల డేటాబేస్ కేంద్రీకరణ, సాంకేతిక వ్యవస్థ, అప్పీళ్ల వంటి అంశాలపై అభ్యంతరాలు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫారం--6లో సర్‌కు సంబంధించిన ప్రశ్నలను చేర్చడంపై చట్టపరమైన అభ్యంతరాలు వ్యక్తమైనట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక్కడ అసలు ప్రశ్న భిన్నాభిప్రాయం ఉన్నదా లేదా అన్నది కాదు. ఆ చర్యకు చట్టబద్ధమైన అధికారం ఎక్కడి నుంచి వచ్చింది? అనేదే. ఎన్నికల సంఘం తన చర్యలన్నీ చట్టం, నిబంధనలకు అను గుణంగానే జరిగాయనీ, పది నెలల కాలంలోని కొన్ని అంతర్గత నోట్లను మాత్రమే చూపడం ద్వారా మొత్తం వ్యవహారంలో ఒక భాగాన్ని మాత్రమే చూపుతున్నారనీ చెబుతోంది. అంతర్గత చర్చలో భిన్నాభిప్రాయాలు ఉండటం అసాధారణం కాదు. ఒక కమిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారనే కారణంతో ఆ నిర్ణయం వెంటనే చట్టవిరుద్ధం కాదు. అయితే దీనికి మరో వైపు కూడా ఉంది. 'తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే జరిగాయి' అనే ప్రకటన ఒక్కటే, ప్రతి చర్యకు చట్టబద్ధమైన అధికారం ఉందని నిరూపించదు. అందుకే మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్లు ఎస్.వై. ఖురేషీ, ఓ.పి. రావత్ సూచించినట్లు, ముఖ్యమైన నిర్ణయాలకు సంబంధించిన రికార్డు లను-- ఎవరు ఏమి ప్రతిపాదించారు, ఎవరు అభ్యంతరం తెలి పారు, తుది నిర్ణయం ఏమిటి, అది ఏకగ్రీవమా లేక మెజారిటీ తోనా-- ప్రజలకు అందు బాటులో ఉంచడం మంచిది. ఇక్కడ ఒక చట్టపరమైన స్పష్టత అవసరం. ప్రతి నిర్ణయం ఏకగ్రీవంగా ఉండాల్సిందేనని చెప్పడం సరైంది కాదు. వర్తించే చట్టపరమైన విధానాన్ని అనుసరించి అవసరమైనప్పుడు మెజా రిటీతో నిర్ణయం తీసుకోవచ్చు. కాబట్టి ప్రశ్న 'అందరూ అంగీకరించారా?' అనేది మాత్రమే కాదు; 'చట్టబద్ధమైన విధానాన్ని అనుస రించి నిర్ణయం తీసుకున్నారా?' అనేదే.

ఇంకా తీవ్రమైన ప్రశ్న ఓటర్ల డేటాబేస్ కేంద్రీకరణకు సంబంధించినది. ఎన్నికల నమోదు అధికారులకు చట్టం ఇచ్చిన అధికా రాలను ఏదైనా కేంద్ర సాంకేతిక వ్యవస్థ




అధిగమిస్తే, అది కేవలం సాంకేతిక సమస్య కాదు; అది చట్టపరమైన సమస్య. సాఫ్ట్‌వేర్‌కు స్వయంగా చట్టబద్ధమైన అధికారం ఉండదు. అది చట్టబద్ధమైన అధికారికి సహాయపడాలి కానీ అతని స్థానాన్ని ఆక్రమించకూడదు. అందువల్ల ఓటర్ల డేటాబేస్‌పై స్వతంత్ర సాంకేతిక ఆడిట్ అవసరం. ఎవరు డేటాను మార్చగలరు? ఏ అధికారి ఆదేశంతో మార్పు జరుగుతుంది? స్థానిక ఎన్నికల నమోదు అధికారి నిర్ణయాన్ని కేంద్ర వ్యవస్థ మార్చగలదా? ప్రతి మార్పుకు డిజిటల్ రికార్డు ఉందా? వంటి ప్రశ్నలకు సమాధానాలు రావాలి.

### నిష్పాక్షికంగా ఉండటమే కాదు, కనిపించాలి!

పశ్చిమ బెంగాల్‌లో తొలగించిన ఓటర్లకు సంబంధించిన భారీ సంఖ్యలో అప్పీళ్ల విషయంలో కూడా ఇదే పారదర్శకత అవసరం. ఎన్నికల సంఘం తరఫున అప్పీళ్లు దాఖలు చేయడానికి ఎవరు అనుమతి ఇచ్చారు? ఏ చట్టం కింద ఇచ్చారు? ఆ నిర్ణయాన్ని ఎవరు అమలు చేశారు? అన్నది రికార్డులతో స్పష్టమవ్వాలి. ఈ వివాదానికి మరో రాజ్యాంగపరమైన నేపథ్యం ఉంది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టం-- ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో ప్రధానమంత్రి నియమించే కేంద్ర కేబినెట్ మంత్రిని ఉంచింది. ఇటీవల జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ మార్పు కేంద్ర ప్రభుత్వానికి ప్రభావవంతమైన వీటో లభించే పరిస్థితిని సృష్టిస్తుందనీ, ఇది 'పర్సెప్షన్ టెస్ట్' పరంగా ప్రశ్నలు లేవ నెత్తుతుందనీ వ్యాఖ్యానించారు. ప్రజల దృష్టిలో ఎన్నికల సంఘం స్వతంత్రంగా కనిపించాల్సిన అవసరాన్ని ఈ వ్యాఖ్య స్పష్టం చేస్తుంది. ఇక్కడే నవీన్ చావ్లా వ్యవహారం గుర్తుకు వస్తుంది. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు, 2006లో ఎన్‌డీఏ 205 మంది ఎంపీల సంతకాలతో రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌కు వినతిపత్రం సమర్పించి, ఎన్నికల కమిషనర్ నవీన్ చావ్లాను తొలగించాలని కోరింది. ఆయనకు కాంగ్రెస్ నాయకులతో రాజకీయ, వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయనీ, అవి ఎన్నికల కమిష నర్ నిష్పాక్షికతపై సందేహాలు కలిగిస్తున్నాయనీ ఎన్ డీఏ ఆరోపించింది. ఆ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. ఆ సమయంలో బీజేపీ ముందుకు తెచ్చిన ప్రధాన సూత్రం-- ఎన్నికల కమిషనర్ నిష్పాక్షికంగా ఉండటమే కాకుండా, ఉన్నట్టు కనిపించాలి కూడా.

### అధికారంలోనూ, ప్రతిపక్షంలోనూ

2006 పరిస్థితిని 2026 పరిస్థితితో పూర్తిగా సమానం చేయడం సరైంది కాదు. అప్పటి ఆరోపణలు ఒక కమిషనర్ రాజకీయ సంబంధాలపై ఉండగా, ఇప్పుడు ఎన్నికల నిర్వహణ విధానాలు, ఫారాలు, డేటాబేస్, అంతర్గత నిర్ణయ ప్రక్రియపై కమిషనర్ల అభ్యంతరాలు వెలుగులోకి వచ్చాయి. అయినప్పటికీ రాజ్యాంగ సూత్రం మాత్రం ఒకటే-- ఎన్నికల సంఘంపై ప్రజలకు విశ్వాసం ఉండాలి. 2006లో బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రపతి, పార్లమెంటు, న్యాయస్థానం వంటి సంస్థాగత మార్గాలను ఉపయోగించింది. నేడు ప్రతిపక్ష పార్టీలూ అదేస్థాయి ఆధారాలతో ముందుకు రావాలనుకుంటే, కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా అధికారిక రికార్డులు కోరాలి, నిర్దిష్ట చర్యలను న్యాయపరంగా సవాలు చేయాలి, అవసరమైతే స్వతంత్ర ఆడిట్ కోరాలి. మరి బీజేపీ ఏం చేయాలి? 2006లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కోరిన అదే ప్రమాణాన్ని ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు కూడా పాటించాలి. ఎన్నికల సంఘంపై వచ్చిన ఆరోపణలను రాజకీయ దాడిగా కొట్టిపారేయకుండా రికార్డులను బహిర్గతం చేయాలి. చట్టబద్ధమైన అధికారం లేకుండా ఏదైనా చర్య జరిగినట్లు నిర్ధారణ అయితే దానిని సరిచేయాలి. ఓటర్ల హక్కులకు నష్టం జరిగితే పరిహార మార్గం కల్పించాలి. తప్పు చేసిన వ్యక్తి ఎవరు అనేకంటే, తప్పు ఎలా జరిగింది, దాన్ని ఎలా నిరోధించాలి అన్నది చూడాలి. ఇది బీజేపీకే కాదు, కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీలకూ వర్తించే ప్రమాణం కావాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక ప్రమాణం, అధికా రంలో ఉన్నప్పుడు మరో ప్రమాణం ప్రజాస్వామ్య సంస్థలకు ప్రమాదకరం. ఎన్నికల సంఘం బీజేపీ వైపుందా, కాంగ్రెస్ వైపుందా అనేది ప్రశ్న కాదు. ఎన్నికల సంఘం రాజ్యాంగం వైపు ఉందని ప్రజ లకు స్పష్టంగా కనిపించేలా పనిచేస్తున్నదా? అదే అసలు పరీక్ష. గెలిచినవారికీ, ఓడిపోయినవారికీ ఎన్నికల ఫలితాన్ని అంగీకరించేంత విశ్వాసం కలిగించగలిగితేనే ఎన్నికల సంఘం తన రాజ్యాంగ బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తించినట్లవుతుంది.

# వరంగల్ జిల్లా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఓటర్లను కార్యాలయాలకు పిలిచి నోటీసులు, పత్రాల స్వీకరణ చేయరాదు. బీ.ఎల్.ఓ.లు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి, పత్రాలను ఇంటి వద్దే స్వీకరించాలి. ఫారం-6, 7, 8 పెండింగ్, పరిష్కార వివరాలను రాజకీయ పార్టీలకు అందించాలి ఎస్ఐఆర్-2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ. ఎస్ఐఆర్-2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలు సమర్పించడానికి కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు.





ఇకపై సాధారణంగా ఓటర్లను విచారణ (హియరింగ్) కోసం కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఫారం-6 డిక్లరేషన్ తప్పనిసరి

కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ ఆదేశించారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 1,94,395 కి గాను ఇప్పటి వరకు 1,04,181హియరింగ్ చేయగా, ఇంకాను 90,214 పెండింగ్ హియరింగ్ చేయవలసి ఉన్నాయని, వాటిని వారం లోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఎలక్షన్ సూపరిండెంట్ రజిని తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ రిజిస్ట్రేషన్లను పెండింగ్ లో ఉంచొద్దు

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి

మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూముల రిజిస్ట్రేషన్లు,భూ రీసర్వేపై తహసీల్దారులతో అదనపు కలెక్టర్ సమావేశం తహసిల్దార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్లను పెండింగ్ లో ఉంచొద్దని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి తహసిల్దార్లను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్లు, భూముల రీ సర్వే అంశాలపై అదనపు కలెక్టర్ తహసిల్దార్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్ ల కోసం చలానా కట్టి మూడు రోజుల ఆగినట్లయితే ఎందుకు ఆపారనే కారణాల వివరాలను తహసిల్దార్లు తెలియజేయాలన్నారు.





సంబంధిత రిజిస్ట్రేషన్ దారులకు ఎందుకు ఆపినారు అనే విషయాన్ని తెలియజేస్తూ నోటీసు అందజేయాలన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డీవోలు, అదనపు కలెక్టర్ ను సంప్రదించాలని కొనుగోలుదారులకు సూచించారు. ఏవైనా అక్రమాలు జరిగితే తీవ్రంగా పరిగణించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా మండలాల పరిధిలో భూ రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో తహసీల్దారులు పర్యటించాలని అన్నారు. భూ రీ సర్వేలో సర్వేయర్లతో సమన్వయం చేస్తూ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులతో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా ర్యాలీ, రక్తదాన శిబిరం

- స్వచ్ఛంద రక్తదానం ప్రాణదానంతో సమానం
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ అప్పయ్య

మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి రక్తనిధి కేంద్రం ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన ర్యాలీ, స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలోని పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం (ఖఖీఔజ) వద్ద ప్రారంభమైన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. కుమార్‌పల్లి మీదుగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన ఆవశ్యకతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ... రక్తదానం చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించి వారి ప్రాణాలను కాపాడవచ్చని





తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, ఇది ఒక గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. 18 సశీ.ల నుండి 60 సశీ.ల వయస్సు గల వారు రక్త దానం చేయాలి.

అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అధికారులు స్వచ్ఛంద రక్తదాన ప్రతిజ్ఞ చేశారు.

ఆ తర్వాత ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించగా 15 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజుల, రక్తనిధి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిఖిల, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అనిల్, మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సీహెచ్ఓ ప్రేమలత, డెమోలు సువార్త, ఎల్లయ్య, రవీందర్, ఎంపీహెచ్ఈఓ విప్లవ్ కుమార్, ల్యాబొరేటరీ టెక్నీషియన్లు శ్రీనివాసరావు, జ్యోతి, పీహెచ్ఎన్ రామేశ్వరి, సూపర్‌వైజర్ బజ్జీ సమ్మా, హెల్త్ అసిస్టెంట్లు రాజేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, కమలాకర్, కేసి కుమార్, శరత్, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విలేకర్లపై చర్యలు తీసుకోండి

జవహర్ నగర్ సిఐ సైదులు కు విలేకరుల వినతి.

జవహర్ నగర్, అక్టోబర్ 01. (వార్త ప్రతినిధి) :

జవహర్ నగర్ పరిధిలో నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని గురువారం జవహర్ నగర్ చెందిన పలు పత్రిక, టీవీ ఛానల్ రిపోర్టర్లు జవహర్ నగర్ సిఐను కలిసి మన పత్రం అందజేశారు. ఇటీవల కాలంలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు చోట్ల నకిలీ విలేకరుల ఆగడాలు వెలుగులోకి రావడం పై తీవ్రంగా స్పందించిన విలేకరులు చర్యలు చేపట్టాలని కలిసి వంటి పత్రం అందజేశారు దీనిపై స్పందించిన సీఐ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ సంస్థలకు చెందిన మీడియా విలేకరులు పాల్గొన్నారు.



# చేనేత క్లాస్టర్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం జిల్లాలోని కొత్తవాడ లోని మట్టేవాడ,దయానంద్ చేనేత క్లస్టర్లను సందర్శించి, అక్కడి ఉత్పత్తుల తయారీ విధానంను పరిశీలించారు. చేనేత కార్మికులకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక సహకారం, మార్కెటింగ్ సదుపాయాలపై అధికారులతో చర్చించారు. స్థానికంగా తయారయ్యే చేనేత ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడంతో పాటు, ఆన్‌లైన్ మార్కెటింగ్, ఈ-కామర్స్ వేదికల ద్వారా ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు, అంతర్జాతీయ మార్కెట్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరంగల్ ఎక్స్‌పోర్ట్ హబ్‌ను వినియోగించుకుని జిల్లాలో తయారయ్యే చేనేత, ఇతర స్థానిక ఉత్పత్తులకు ఎగుమతి అవకాశాలను పెంపొందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

వరంగల్‌లో అభివృద్ధి చెందుతున్న పర్యాటక రంగాన్ని అనుసంధానం చేసుకుని స్థానిక ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలన్నారు.

చేనేత కార్మికులు, ఉత్పత్తిదారుల సంఘాలకు అవసరమైన సాంకేతిక శిక్షణ, నాణ్యత ప్రమాణాలు, బ్రాండింగ్, ప్యాకేజింగ్ తదితర అంశాల్లో సహకారం అందించి, వరంగల్ చేనేత ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో గుర్తింపు వచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

ఈ పరిశీలనలో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారినరసింహ మూర్తి, మరియు రాష్ట్ర చేనేత వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు,తదితర చేనేత కార్మికులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# పేట్‌బషీరాబాద్‌కు కొత్త ఇన్‌స్పెక్టర్.. శ్రీధర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

మీ వార్త / కుత్బుల్లాపూర్ :

పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా శ్రీధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.



ఇప్పటివరకు పేట్‌బషీరాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన విజయవర్ధన్ ఆర్థిక నేరాల విభాగం (జుూఔ)కు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో శ్రీధర్ రెడ్డిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అరికట్టడంతో పాటు నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# కౌకూర్--యాప్రాల్ డివిజన్ అభివృద్ధి పనుల ఎస్టిమేషన్ల ప్రక్రియ వేగవంతం...

యాప్రాల్ , అక్టోబర్ 1: (వార్త ప్రతినిధి)

యాప్రాల్ డివిజన్ పరిధిలోని కౌకూర్, చిన్న కందిగూడ, యాప్రాల్ మెయిన్ రోడ్ ప్రాంతాల్లో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ ప్రతిపాదనలను త్వరితగతిన పూర్తి చేసి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు.

ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ పత్రాలను తన గురువు, డైనమిక్ లీడర్ మైనంపల్లి హనుమంతరావు కు చూపించి, ప్రజల సమస్యల పరిష్కారానికి అందిస్తున్న సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కౌకూర్--యాప్రాల్ డివిజన్‌లో ప్రతిపాదించిన ముఖ్యమైన అభివృద్ధి పనులు:

- భారత నగర్ -- కట్ట మైసమ్మ దేవాలయం: స్టార్మ్ వాటర్ డ్రైనేజీ
- భార్షపేట్: జజ రోడ్డు నిర్మాణం
- కిందిబస్తీ: కమ్యూనిటీ హాల్
- ధనంజయ ఎస్టేట్స్ ఒ ఆర్క్ మెజెస్టిక్: సిసి రోడ్ల నిర్మాణం
- చిన్న కందిగూడ: నూతన స్కిల్ డెవలప్‌మెంట్ హాల్
- మల్లికార్జున నగర్: స్టార్మ్ వాటర్ డ్రైనేజీ
- బతుకమ్మ కృతిక చెరువు: అభివృద్ధి పనులు
- ఓం శ్రీ హైట్స్ -- గ్రీన్‌వుడ్స్ రెసిడెన్సీ: స్టార్మ్ వాటర్ డ్రైనేజీ
- యాప్రాల్ మెయిన్ రోడ్: గుంతల మరమ్మతులు ఒ బిటీ రోడ్డు పనులు

కౌకూర్ మరియు యాప్రాల్ డివిజన్ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన పనుల ఎస్టిమేషన్ల ప్రక్రియను వేగవంతం చేసి, తదుపరి దశలో పనులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మల్లికార్జున్ కోరారు.

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతున్న మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్ శ్రీ సంచిత్ గంగ్వార్ ఐ.ఏ.ఎస్ కౌకూర్ మరియు యాప్రాల్ డివిజన్ ప్రజల తరఫున తుడిమెళ్ల మల్లికార్జున్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

"ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తాం" అని మల్లికార్జున్ తెలిపారు.

# బహుజన వికాస్ వేదిక

- హన్మకొండ జిల్లా కన్వీనర్ గా సామాజిక తెలంగాణ ఉద్యమకారుడు,

హన్మకొండ జిల్లా నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన రామంచ రాజేందర్ ను నియమించినట్లు బహుజన వికాస్ వేదిక చైర్మెన్ ఈర్ల సాగర్ ప్రకటించడం జరిగింది.

నా సేవలు గుర్తించి నాపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ గా బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మహనీయుల ఆశయాల సాధనకై సంస్థ నియమనిబంధనలకు కట్టుబడి నమ్మకంగా పని చేస్తానని రామంచ రాజేందర్ తెలియజేయడం జరిగింది.



## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్
## గణేష్ లడ్డు వేలం రూ. 5,00,001/-

- శైలజ శ్రీనివాస్ గౌడ్

లిజవహర్ నగర్, అక్టోబర్ 01 (వార్త ప్రతినిధి) :



సీపీఐ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ లడ్డు, కలశం మరియు శాలువా వేలంపాట ఘనంగా జరిగింది. ఈ వేలంపాటలో సీపీఐ కాలనీకి చెందిన వసపురి శ్రీమతి శ్రీ శైలజ శ్రీనివాస్ రూ. 5,00,001/-లకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు వారికి, వారి కుటుంబానికి ఎల్లవేళలా స్వామివారి ఆశీస్సులు ఉండాలని, వారి కోరికలన్నీ నెరవేరాలని ఆకాంక్షిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు మాధవ్, కేశవ్, శివ, సత్యం, ఉమేష్, సురేష్, ఎం.ఎం.కె సతీష్, ఎల్లేష్, శ్రీధర్, రామ్ యాదవ్, మల్లేష్ తదితర నిర్వాహకులు మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 3వ డివిజన్ ఎస్సీ సెల్
## అధ్యక్షులుగా కొలిపాక సాయి కిరణ్

- నియామక పత్రాన్ని అందజేస్తున్న వజ్రేష్ యాదవ్

జవహర్ నగర్, అక్టోబర్ 1 (వార్త ప్రతినిధి) :

కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా, అణగారిన వర్గాల కోసం నిత్యం పోరాడే



నాయకుడిగా గుర్తింపు పొందిన కొలిపాక సాయి కిరణ్ కు పార్టీ సముచిత గౌరవం దక్కింది. జవహర్ నగర్ 3వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్ష బాధ్యతలను పార్టీ ఆయనకు అప్పగించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య ఆయన సేవలను, నిబద్ధతను గుర్తించి ఈ బాధ్యతలను అప్పజెప్పారు.

అణగారిన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ కార్యక్రమాల్లో ముందుండే సాయి కిరణ్ కు ఈ పదవి దక్కడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ బాధ్యతతో ఆయన పార్టీని మరింత బలోపేతం చేస్తారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ.. తనకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో. ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య. మహిళా నాయకురాలు అనంతలక్ష్మి. గడ్డం శ్రీనివాస్. మాట్ల క్రాంతి కుమార్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకునాణ్యమైన భోజనం అందించాలి.

- జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఉపేందర్

అక్టోబర్ 1 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి :



వెల్దుర్తి మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ బీసీ హాస్టల్ ను గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఉపేందర్ సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ సుజాతన్ కు సూచించారు. వసతి గృహంలో వంటశాల మరుగుదొడ్లు గదులు స్నానపు గదులు పరిసరాలు పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్త తీసుకోవాలని ఉపేందర్ సూచించారు. వంటశాలను శుభ్రతతో పాటు ఈగలు దోమలు లేకుండా ఎప్పటికప్పుడు వాష్ చేసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు శుభ్రమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు దుప్పట్లు నోట్ బుక్స్ అందించారని వార్డెన్ సుజాతను అడిగి తెలుసుకున్నారు. 24 గంటలు సిబ్బంది హాస్టల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

## ఆస్ట్రేలియా పర్యటన ముగించుకుని
## వచ్చిన మాజీ మంత్రి మల్లారెడ్డికి ఘన స్వాగతం

జవహర్ నగర్, అక్టోబర్ 1 (వార్త ప్రతినిధి)



ఆస్ట్రేలియా పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి జవహర్ నగర్ బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు ఆలూరి సంగీత రాజశేఖర్, పల్లపు రవి.. ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పిన్నోజు సుధాకర్ చారి, బిర్రు ఎల్లా స్వామి, కుటికంటి వెంకటేష్ గౌడ్, , మూల సోమయ్య గౌడ్. ఆశా సంతోష్, దోషి సత్యం, ముకేర సతీష్ యాదవ్, అహ్మద్ పాషా, చంద్రమౌళి చారి, నాయకురాలు విమల తదితర జవహర్ నగర్ బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హనుమకొండ సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పట్ల పీఐవోలు త్వరగా స్పందించాలి






- హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్టీఐ నోడల్ అధికారి కె. శ్రీనివాస్

మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పట్ల పౌర సమాచార అధికారులు (పీఐవోలు) గడువుకంటే ముందే స్పందించి దరఖాస్తుదారుకు తగిన సమాచారం వివరాలని అందించాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్టీఐ నోడల్ అధికారి కె. శ్రీనివాస్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ కార్యాలయాలలో పౌర సమాచార అధికారులు (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్)కు సమాచార హక్కు చట్టం- 2005 సమర్థవంతమైన అమలుకు జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్టీఐ నోడల్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సమాచారం అందించాలన్నారు. ఆర్టీఐ దరఖాస్తులపై పీఐఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులను వీలైనంత త్వరగా సమాచారాన్ని అందించాలని అధికారులను సూచించారు.

ఈ సమావేశంలో సామాజికవేత్త ఈ.వి.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఆర్టీఐ దరఖాస్తుల్లో కార్యాలయాల్లో జరుగుతున్న విధివిధానాలు, అధికారుల పనితీరు, వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని మాత్రమే కోరుతారని, వాటిని చూసి అధికారులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఆర్టీఐ దరఖాస్తు వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు దానిని పరిశీలించి సమాచారం ఇవ్వాలన్నారు.

ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను గురించిన వివిధ అంశాలను ఆర్టీఐ ట్రైనర్ ధరమ్ సింగ్ ఠాకూర్, ఆర్టీఐ కార్యకర్త, అడ్వకేట్ పొట్లపల్లి వీరభద్రరావు అవగాహన కల్పించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ఇతర అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు చైల్డ్ వికాస్ ఫౌండేషన్ మరో ముందడుగు







హైదరాబాద్, అక్టోబర్ 1 ( మన మీ వార్త):

చైల్డ్ వికాస్ ఫౌండేషన్ (సీవీఫ్ ) ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన 3వ బ్యాచ్ శిక్షణార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ, అలాగే 4వ బ్యాచ్ శిక్షణార్థులకు శిక్షణ సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక కార్యకర్త, ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ ( పి ఓ డబ్ల్యు) జాతీయ కన్వీనర్ వి. సంధ్య హాజరయ్యారు. లింగ సమానత్వం, మహిళల భద్రత, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆమె చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. చైల్డ్ వికాస్ ఫౌండేషన్ మహిళలు, పిల్లల అభ్యున్నతి కోసం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వి. సంధ్య అభినందించారు. టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళలకు నైపుణ్యంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని పేర్కొన్నారు. శిక్షణార్థులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేసిన శిక్షకురాలు పి. స్వప్నను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి అమరేశ్వరి మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లల సంక్షేమం కోసం చైల్డ్ వికాస్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. మహిళలకు వృత్తి నైపుణ్యాలు అందించడం ద్వారా వారు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు దోహదపడుతున్నారని అన్నారు. సీవీఫ్ ట్రస్టీ పుష్ప రెడ్డి పర్యవేక్షణలో శ్రీ దండు రమేష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీమ్ లీడర్లు ఎస్. మమత, అలివేలు, లక్ష్మితో పాటు హైదరాబాద్ బృందం సభ్యులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

మహిళలకు నైపుణ్యం -- కుటుంబాలకు ఆర్థిక భరోసా -- సమాజానికి అభివృద్ధి అనే లక్ష్యంతో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది.

# విజయ డైరీ కార్యకలాపాలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి.





- జిల్లాలో విజయ డైరీని ప్రమోట్ చెయ్యాలి.
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :

గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇంచార్జీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, విజయ డైరీ ఉప సంచాలకులు జి. ధన్ రాజ్ , జిల్లా సహకార శాఖ అధికారి, రైతులు, సర్పంచ్ లు, డైరీ రైతులు, బ్యాంకర్స్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయ డైరీ ని ప్రమోట్ చేయడం కోసం జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత వారితో ఒక కమిటీని వేసి గ్రామసభ నిర్వహించి జిల్లాలోని పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు (యాక్షన్ ప్లాన్ ) సిద్ధం చేసి వెంటనే ఇవ్వాలని, ఎక్కువ పాల దిగుబడి ఉన్నచోట విజయ డైరీ కలెక్షన్ పాయింట్స్ ను ఏర్పాటు చేసి వాహనాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు, సహకార సంఘాల ద్వారా కొత్తగా సొసైటీలను ఏర్పాటు చేయాలని సూచించారు, విజయ డైరీ ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి ఎలాంటి మోసాలు ఉండవని రైతులకు సౌకర్యాలు ఉంటాయని, ప్రభుత్వ సబ్సిడీలు, బ్యాంకు రుణాలు పరిశ్రమల ద్వారా సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, పశు సంపదకు ఇన్సూరెన్స్ కూడా అవకాశం ఉంటుందని, పీఎంవిబి, విబిజి రాంజీ పథకం ద్వారా పాడి పరిశ్రమల అభివృద్ధి కోసం వచ్చే బ్యాంకు రుణాలను అందించాలని తెలిపారు.

పాడి రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గిట్టుబాటు ధరతో పాటు తదితర సౌకర్యాలను అందించడం జరుగుతుందన్నారు,పాడి రైతులకు నాణ్యమైన పశుదానా తక్కువ ధరకు అందించడం జరుగుతుందని, సబ్సిడీపై క్యాల్షియం మినరల్ మెచ్యూర్, నటల నివారణ మందులు, గడ్డి విత్తనాలు అందించడం, విజయ పాడి రైతులకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకుల ద్వారా పాడి పశువుల కొనుగోళ్లకు అవసరమైన రుణ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు.

ఈ సమావేశంలో శ్రీమన్నారాయణ రెడ్డి, పాడి పరిశ్రమ యువ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## ముత్యంపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**కాసిపేట, అక్టోబరు 1 (మన మీ వార్త మండల ప్రతినిధి) :**



కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. గ్రామంలోని 8వ వార్డులో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ చాహాకటి సుగుణ, ఉపసర్పంచ్ మల్లెత్తుల సందీప్, కాసిపేట ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యుడు మద్దెవేణి వేణు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.
జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస్కూరి విక్రమ్‌రావు, కాసిపేట మండల అధ్యక్షుడు పన్నాల మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధం బాపు, సిద్ధం రాములు, గుర్రాల వేణు, ఇంగు నారాయణ, మద్దెవేణి భీమయ్య, ఆడేపు శ్రీనివాస్, దాసరి శంకర్, బాలగాని రాగులయ్య, నాంసాని రాజు, పెద్దపల్లి నరేష్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే కు అసెంబ్లీ సమావేశంలో శ్రద్ధాంజలి

**మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :**






ఇటీవల గుండెపోటుతో అస్వస్థకు గురై మృతి చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో శ్రద్ధాంజలి ఘటించి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ గౌరవ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారు ప్రభుత్వ అధికారికంగా శ్రద్ధాంజలి జ్ఞాపకా పత్రాన్ని పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో. నేడు కీర్తిశేషులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి సతీమణి పెద్ది స్వప్న గారికి నేడు శ్రద్ధాంజలి జ్ఞాపకాపత్రాన్ని గౌరవ జిల్లా కలెక్టర్, వరంగల్ గారి ఆదేశాల మేరకు అందజేయడం జరిగింది. ముప్పు కృష్ణ నల్లబెల్లి మండల తహసీల్దార్.

## జిల్లా స్థాయి పోటీల్లో కాసిపేట మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కాసిపేట, అక్టోబర్ 1 (మన మీ వార్త మండల ప్రతినిధి):**




జిల్లా స్థాయి పీఎం శ్రీ పోటీల్లో కాసిపేట తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. మంచిర్యాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు సత్తాచాటారు.
ఏడో తరగతి విద్యార్థి కె. సాకేత్ స్పెల్ బీ పోటీల్లో జిల్లా ప్రథమ స్థానం, కె. స్వప్న పాటల పోటీల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని కోట సాయి మనోజ్ఞ శాస్త్రీయ నృత్య పోటీల్లో జిల్లా ద్వితీయ స్థానం పొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్‌తో పాటు విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులు సీహెచ్. అనిత, పి. వనీతాగ్రేస్, జె. ప్రవీణ్, ఏ. భాగ్యశ్రీ, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు, వైద్య ఆరోగ్య శాఖ తరపున జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఆరోగ్య శిబిరం

**మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:**





జనగామ జిల్లా డీఎంహెచ్ఓ వాణిశ్రీ ఈ సందర్భంగా వయోవృద్ధులు అందరూ కూడా పౌష్టికాహారం తీసుకోవాలని, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి అని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో (147) మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు.

## జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం

**కాసిపేట, అక్టోబర్ 1 (మన మీ వార్త మండల ప్రతినిధి):**



మండలంలోని పల్లంగూడ గ్రామపంచాయతీ పరిధిలోని యుద్ధం సింగ్ కలరి ఆశ్రమంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు పత్తిపాక సిద్ధార్థ్, పత్తిపాక హర్షిత్‌కుమార్ జాతీయ స్థాయి శిక్షణకు ఎంపిక కావడంతో వారిని గురువారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారికి శిక్షణ అందిస్తున్న గురువు యశ్వంత్ మహారాజ్‌ను సన్మానించారు.
కేలో ఇండియా యూత్ గేమ్స్‌లో భాగంగా ఈ నెల 27న ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కలరి పోటీల్లో ప్రతిభ కనబరిచిన పత్తిపాక సిద్ధార్థ్, పత్తిపాక హర్షిత్‌కుమార్ జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికయ్యారు. యుద్ధ విద్యల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లంగూడ సర్పంచ్ దుస్స విజయ, కోమటిసేన సర్పంచ్ జాడి మాణిక్య శంకర్, ఉపసర్పంచ్ కొడప అనంతరావు, బుగ్గగూడ ఉపసర్పంచ్ రాజయ్య, సామాజిక చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, మదివేణి చిన్న భీమయ్య, ముఖ్య సలహాదారులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులు గతాన్ని తలచుకుని బాధపడకుండా వర్తమానాన్ని ఆనందంగా గడపాలి

**- వయోవృద్ధుల అనుభవాలను భావితరాలకు అందించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





వయోవృద్ధులు గతాన్ని తలచుకుని బాధపడకుండా, ఎలాంటి ఉద్రేకాలకు లోనుకాకుండా ప్రశాంతంగా వర్తమానాన్ని ఆనందంగా గడపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కుటుంబంలో, సమాజంలో ఓర్పుతో సర్దుబాటు అవుతూ తమ విలువైన అనుభవాలను భావితరాలకు అందించాలని కోరారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో వయోవృద్ధుల అనుభవాలు ఎంతో కీలకమన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న 'స్ఫూర్తి' కార్యక్రమంలో విశ్రాంత విద్యావంతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకోవడం అభినందనీయమన్నారు. వయోవృద్ధుల అనుభవాలను పిల్లలతో పంచుకోవడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి, భయం లేకుండా వేదికలపై మాట్లాడే సామర్థ్యం, ఆసక్తి పెరుగుతున్నాయని తెలిపారు. వయోవృద్ధులు కృంగిపోకుండా ప్రశాంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, గతాన్ని గుర్తుచేసుకుని బాధపడకుండా ప్రస్తుతాన్ని సంతోషంగా ఆస్వాదించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ ఆస్తిపాస్తులను తమ వద్దే ఉంచుకోవాలని, అవసరమైతే వీలునామా రాయాలని కలెక్టర్ సూచించారు.
కొడుకులు, కూతుళ్లకు ముందుగానే సేల్‌డీడ్ లేదా గిఫ్ట్‌డీడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. వయోవృద్ధులకు ఏవైనా సమస్యలు ఎదురైతే 14567 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి అవసరమైన సహాయం పొందాలని సూచించారు.
అడిషనల్ కలెక్టర్లు మాట్లాడుతూ వయోవృద్ధులు తమ హక్కులు, వయోవృద్ధుల సంక్షేమానికి సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు ఆర్డీవో, జిల్లా కలెక్టర్ లేదా జిల్లా సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. ఆర్డీవో నర్సంపేట ఉమారాణి మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, వారికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.
జిల్లా సంక్షేమ అధికారి రాజమణి మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.
సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా సంక్షేమ శాఖను సంప్రదించాలని కోరారు. జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు మల్లారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ, సంరక్షణ బాధ్యత కుటుంబ సభ్యులదేనని, వారిని ఎలాంటి ఇబ్బందులకు గురిచేయరాదని కోరారు.
ఈ సందర్భంగా గతంలో రైల్వే ప్రయాణాల్లో వయోవృద్ధులకు కల్పించిన 40 శాతం రాయితీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయాన్ని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాయితీ పునరుద్ధరణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టానికి సంబంధించిన గైడ్ పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లలో వయోవృద్ధుల చట్టాలపై అవగాహన కల్పించే డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. వయోవృద్ధులతో ప్రతిజ్ఞ చేయించారు.
జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లను వయోవృద్ధుల తరపున శాలువాలతో సన్మానించారు.
కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, ఆర్డీవో నర్సంపేట ఉమారాణి, డీపీఓ ఫణికుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజారెడ్డి, పీడీ డీఆర్డీఏ నాగపద్మజ, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు మల్లారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, వయోవృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధుల అనుభవమే సమాజానికి మార్గదర్శకం







**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు**

**మన మీ వార్త అక్టోబర్ 01 వరంగల్ మరి జిల్లా ప్రతినిధి :**

వృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి మార్గదర్శకమని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు.
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం--2026ను పురస్కరించుకొని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ వయస్సు శరీరానికి మాత్రమేనని, మనసుకు వయస్సుతో సంబంధం లేదని పేర్కొన్నారు. ప్రజలందరి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు రూపొందించి సంక్షేమ పాలన అందిస్తోందన్నారు. వయోవృద్ధులు డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు.
వయోవృద్ధ మహిళలు ప్రత్యేక మహిళా సంఘాల్లో చేరి ప్రభుత్వ పథకాలు, సంఘ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులు వృద్ధులను ప్రేమాభిమానాలతో చూసుకోవాలని, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.
మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థకు వృద్ధులే బలమైన పునాదులని అన్నారు. వారి అనుభవాలు, సలహాలు భావితరాలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వయోవృద్ధులను గౌరవంగా చూసుకుంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.
మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్ మాట్లాడుతూ తల్లిదండ్రులను సేవించడం, గౌరవించడం అన్నింటికంటే గొప్ప పూజ అని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, వారు ఒంటరితనానికి గురికాకుండా కుటుంబ సభ్యులు ప్రేమాభిమానాలతో అండగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమ ప్రతిజ్ఞ చేశారు. వయోవృద్ధులను ఘనంగా సన్మానించి, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన వయోవృద్ధులకు బహుమతులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, బీడబ్ల్యూఓ ప్రేమలత, ఏపీడీ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల విద్యాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**- విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న గండ్ర...**

**పరకాల ప్రతినిధి మన మీ వార్త:**

రేగొండ మండలం,లింగాల క్రాస్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల విద్యాలయాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించారు.
ఈ సందర్భంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యాలయంలోని వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యాలయంలో పరిస్థితులు బాగానే ఉన్నప్పటికీ, అక్కడక్కడా కొన్ని చిన్నచిన్న లోపాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.
ముఖ్యంగా తరగతి గదిలో ఫ్యాన్లు,లైట్లు సరియైన వెంటిలేషన్ అందుబాటులో లేకపోవడం,చిన్నపాటి మరమ్మతులు అవసరం ఉండటం వంటి సమస్యలను గుర్తించడం జరిగింది. సంబంధిత అధికారులు వీటిని త్వరితగతిన పరిష్కరించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.
అదే విదంగా రాష్ట్ర స్థాయిలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో గత సంవత్సరం మంచి ర్యాంక్ లు సాధించడం జరిగింది.
ఇక్కడ విద్యార్థినులకు మంచి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు, క్రమ శిక్షణతో మంచి లక్ష్యంతో చదువుతున్న విద్యార్థినులకు శు భాకాంక్షలు తెలిపారు.




విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యాలయంలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను ఇదే విధంగా మెరుగ్గా నిర్వహించాలని ఆయన సూచించారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- తహసీల్దార్‌కు తుడుందెబ్బ నాయకుల వినతి**

**కాసిపేట, అక్టోబర్ 1 (మన మీ వార్త మండల ప్రతినిధి):**



మండలంలో కుల, ఆదాయ, ఆలస్య జనన, ఆలస్య మరణ ధ్రువపత్రాల జారీతో పాటు భూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ తుడుందెబ్బ జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం కాసిపేట తహసీల్దార్ సునీల్ కుమార్ దేశ్ పాండే కు వినతిపత్రం అందజేశారు.
ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చినప్పుడు సకాలంలో స్పందించడం లేదని, వివిధ కారణాలతో సమస్యలను వాయిదా వేస్తున్నారని నాయకులు ఆరోపించారు. ధ్రువపత్రాల జారీ, భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించి ప్రజలకు సత్వర సేవలు అందించాలని వినతిపత్రంలో కోరారు.
ఇకపై సమస్యల పరిష్కారంలో ఇదే విధంగా జాప్యం కొనసాగితే తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, కాసిపేట మండల అధ్యక్షుడు మంగ శ్రీకాంత్, అర్క జనంతరావు పటేల్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గృహ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని

- ఆర్ డి డి ఫిర్యాదు
- ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు ఏకు శంకర్ మాదిగ

**పరకాల ప్రతినిధి మన మీ వార్త పరకాల, అక్టోబర్ 1:**

పరకాల పట్టణంలోని గొడ్ల అంగడి ముందు, ఇంటి నంబర్ 3-277 వద్ద మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా గృహ నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ లిలిరీజనల్ డైరెక్టర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారికి ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు ఏకు శంకర్ మాదిగ ఫిర్యాదు చేశారు

ఈ సందర్భంగా గురువారం శంకర్ మాదిగ మీడియాతో మాట్లాడుతూ.. సదరు గృహ నిర్మాణానికి సంబంధించిన భవన నిర్మాణ అనుమతులు, ఆమోదిత నిర్మాణ ప్రణాళికకు అనుగుణంగా నిర్మాణం జరుగుతోందా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు. రోడ్డు ఎఫెక్టెడ్ ఏరియా కింద వదలాల్సిన స్థలాన్ని వదలకుండా నిర్మాణం చేపట్టినట్లు,



అలాగే భవనం చుట్టూ నిబంధనల ప్రకారం అవసరమైన ఖాళీ స్థలం లేకుండా నిర్మాణం జరుగుతున్నట్లు స్థానికంగా అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా భవనం ముందు భాగంలో రోడ్డు వైపు బాల్కనీని పొడిగించి నిర్మించినట్లు, డ్రైనేజీపై పిల్లర్లు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. దీనివల్ల ప్రజల రాకపోకలకు, డ్రైనేజీ నిర్వహణకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున అధికారులు ఈ అంశాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు.

ఈ నిర్మాణంపై ఇప్పటికే పరకాల మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని శంకర్ మాదిగ తెలిపారు. భవన నిర్మాణ అనుమతి, ఆమోదిత నిర్మాణ ప్రణాళిక, సెట్‌బ్యాక్‌లు, రోడ్డు ఎఫెక్టెడ్ ఏరియా, బాల్కనీ నిర్మాణం, డ్రైనేజీపై ఏర్పాటు చేసిన పిల్లర్లు తదితర అంశాలపై సమగ్రంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్మాణం సంబంధిత అనుమతులు, మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారుల విచారణలో తేలితే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజా స్థలం, రోడ్డు, డ్రైనేజీకి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఏకు శంకర్ మాదిగ కోరారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఎస్ ఐ ఆర్ ను రద్దు చెయ్యాలి..

- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి..
- వామపక్ష పార్టీల డిమాండ్

**నిర్మల్ జిల్లా, అక్టోబర్ 01(మన మీ వార్త):**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తొత్తుగా మారిన కేంద్ర ఎన్నికల సంఘం తీసుకువచ్చిన అప్రజాస్వామిక నువెంటనే రద్దు చేయాలని మరియు ఓట్ల దొంగతనాన్ని (ఓట్ చోరీ) అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం పరిపాలన అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఐ (ఎంల్ ) మాస్ లైన్ పార్టి నిర్మల్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ దేశంలో ఎన్నికల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ ఐ ఆర్ పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందని మండిపడ్డారు. ఈ ఎస్ ఐ ఆర్ వల్ల గ్రామీణ పేదలు, వలస వెళ్లే కూలీలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీలకు చెందిన లక్షలాది మంది ఓటర్ల ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నికల సంఘం అంటే స్వతంత్రంగా ఉండాలి, కానీ నేడు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్రాజ్యాంగాన్ని పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు తలాడిస్తున్నారని విమర్శించారు. బీహార్, ఇతర రాష్ట్రాలలో జరిగిన ఓట్ల తొలగింపు వ్యవహారమే దీనికి నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడలేని జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.




ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐమ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, సిపిఐ (ఎంల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె రాజు,టీ యూ సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు .బక్కన్న,.రామలక్ష్మణ్,టి యూ సి జిల్లా సహాయ కార్యదర్శి రా. గంగన్న,పి వో డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మీ, మాస్ లైన్ పార్టి జిల్లా కమిటీ సభ్యులు వాగ్మారే మహేందర్,టీ యూ సి ఐ జిల్లా కోశాధికారి ఎండ్ . గఫూర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకుర్ తిరుపతి, ఐ ఎఫ్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం . హరిత,సిపిఐమ్ జిల్లా కమిటీ సభ్యులు తొడ్సం శంభు, కుక్కేరికార్ల వెంకటేష్ కేవీపీస్ జిల్లా నాయకులు, టీ యూ సి ఐ జిల్లా నాయకులు వి.గోదావరి,గంగాధర్, న్యూడెమోక్రసీ జిల్లా కమిటి సభ్యులు రా.వెంకటేష్ మరియు వామపక్ష పార్టీల నాయకు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల బోనస్‌పై యాజమాన్యంతో చర్చలు

- కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.18,300.. వేజ్‌బోర్డు ఉద్యోగులకు రూ.41,500 బోనస్

**దేవాపూర్, అక్టోబరు 1(మన మీ వార్త మండల ప్రతినిధి):**

దేవాపూర్ అదానీ సిమెంట్ ప్లాంట్‌లో కాంట్రాక్టు ఉద్యోగుల బోనస్ పెంపుపై యూనియన్ ప్రతినిధులు యాజమాన్యంతో చర్చలు జరిపారు. అదానీ సిమెంట్ యూనియన్ అధ్యక్షుడు కోక్కిరాల సత్యపాల్‌రావు గురువారం ప్లాంట్‌ను సందర్శించి ఉద్యోగుల బోనస్ అంశంపై యాజమాన్యంతో చర్చించారు. కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జరిపిన చర్చల్లో యాజమాన్యం సానుకూలంగా స్పందించి బోనస్‌లో రూ.500 పెంచేందుకు అంగీకరించినట్లు తెలిపారు. దీంతో కాంట్రాక్టు ఉద్యోగులకు మొత్తం రూ.18,300 బోనస్ అందనుంది.అదేవిధంగా ప్లాంట్‌లో వేజ్‌బోర్డు పరిధిలోని శాశ్వత, లోడింగ్ ఉద్యోగులకు దసరా, దీపావళి బోనస్‌గా రూ.41,500 చెల్లించనున్నట్లు వెల్లడించారు. 43 ఏళ్ల తర్వాత తొలిసారిగా ఈ స్థాయిలో బోనస్ అందుతుండటంతో ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పండుగలకు 20 రోజుల ముందుగానే



బోనస్ చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, ఆర్థిక భద్రతకు ప్రాధాన్యమిస్తూ యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని కోక్కిరాల సత్యపాల్‌రావు తెలిపారు. యాజమాన్యంతో చర్చల ద్వారా ఉద్యోగులకు మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. బోనస్ పెంపు నిర్ణయంపై కాంట్రాక్టు, వేజ్‌బోర్డు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాపూర్ సర్పంచ్ సీడం రాందాస్, యూనియన్ నాయకులు, కంపెనీ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు





- పార్టీ కండువాప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

**చిట్యాల,అక్టోబర్ 1(మీవార్త) :**

మండలంలోని వెంచరామి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు

ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక సర్పంచ్ కాసు రమాకుమార్ నాయకత్వంలో మండల నాయకత్వం మరియు స్థానిక నాయకుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వారికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పార్టీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో రైతులు ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలయ్యాయని ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని పలువురు తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు.

ప్రస్తుతం రైతులకు విద్యుత్ సరఫరా ఎరువుల లభ్యత తదితర సమస్యలు ఎదురవుతున్నాయని ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో ప్రశ్నలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మాటలు చెప్పడం కాదు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించాలన్నారు.

గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం కంటే ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలు కోరుకున్న సంక్షేమం రైతులు కోరుతున్న మద్దతు ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.

వెంచరామి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి రాకతో చిట్యాల మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వానికి ప్రజల నుంచి మరింత మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి ఒక్కరినీ సాదరంగా స్వాగతిస్తున్నామని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జక్కె వెంకటేశం మోరే ధర్మరాజు కల్లేపల్లి సదయ్య చేటుకూరి అశోక్ గుర్రం అయిలయ్య యూత్ ఉపాధ్యక్షుడు తిప్పన శివ ఆశాడపు మల్లయ్య పరికిపండ్ల సమ్మయ్య పరికిపండ్ల సాగర్ పరికిపండ్ల సంతోష్ పలువురు పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ మడికొండ రవీందర్రావు పిట్ట సురేష్ బాబు యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- నాణ్యమైన విద్యతో ప్రభుత్వ పాఠశాలలను జిల్లాలో ఆదర్శంగా నిలపాలి
- ఎం ఈ ఓ కె. హనుమంతరావు, ఎం పి.డి.ఓ. రామకృష్ణ
- "డా. సర్వేపల్లి రాధాకృష్ణన్"

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

హనంకొండ జిల్లా నడిగూడెం మండలం జయంతిని పురస్కరించుకొని నడికూడలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కె. హనుమంతరావు అధ్యక్షత వహించగా, మండల అభివృద్ధి అధికారి శఆర్. రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నడికూడ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాలు మరియు జ్ఞాపికలను అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఎం ఈ కె. హనుమంతరావు, ఎం పి డి ఓ ఆర్ . రామకృష్ణ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు మరింత బాధ్యత, అంకితభావం, వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంచి, నడికూడ మండలాన్ని జిల్లాలో విద్యాపరంగా ఆదర్శ మండలంగా నిలిపేందుకు ప్రతి ఉపాధ్యాయుడు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు..

సన్మానం అందుకున్న మండల ఉత్తమ ఉపాధ్యాయులు:

1. శ్రీ ఎన్. వేణు గోపాల స్వామి కాంప్లెక్స్ హెచ్ఎం
2. శ్రీమతి సి.హెచ్. జ్ఞాన ప్రసునాంబ జీహెచ్ఎం గ్రేడ్-×× 3. శ్రీమతి ఆర్. ప్రణీత ఎస్ఏ (గణితం), ఎఫ్ఏసీ హెచ్ఎం
4. శ్రీ కె. శ్రీనివాస్ ఎస్ఏ (బయో. సైన్స్)
5. శ్రీ డి. తిరుపతి ఎస్ఏ (సోషల్)
6. శ్రీ పి. శ్రీనివాస్ ఎస్ఏ (తెలుగు)
7. శ్రీమతి ఆర్. సుమలత ఎస్ఏ (తెలుగు) 8. శ్రీ సి.హెచ్. ప్రేమానందం ఫిజికల్ డైరెక్టర్ 9. శ్రీ ఆర్. శివకుమార్ ఫిజికల్ డైరెక్టర్ 10. శ్రీ జె. కుమారస్వామి హెచ్ఎం
11. శ్రీ ఎస్.డి. నన్నె సాహెబ్ హెచ్ఎం
12. శ్రీ సి.హెచ్. నరసింహ రెడ్డి హెచ్ఎం 13. శ్రీ వి. మనోహర్ ఎస్జీటీ
14. శ్రీ ఎల్. దేవ ఎస్జీటీ
15. శ్రీ సి.హెచ్. జితేందర్ రావు ఎస్జీటీ
16. శ్రీ పి. అశోక్

ఎంఐఎస్కో-ఆర్డినేటర్, ఎంఆర్సీ నడికూడ

ఈ కార్యక్రమంల టీ పి టి ఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. తిరుపతి, మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు మోడెం రాజేందర్ బాబు, రావుల రమేష్, డి. శ్రావణ, ఎం. బిక్షపతి, రవీందర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు రఘుపతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల

**లక్ష్మన్ చందా, అక్టోబర్01(మన మీ వార్త):**

లక్ష్మణచందా మండలంలోని పార్పెల్లి గ్రామానికి చెందిన వినేష్ కరెంట్ షాక్ తో మృతి చెందిన వారి కుటుంబాన్ని మల్లాపూర్ గ్రామానికి చెందిన పుట్టి ముత్తన్న అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని చామనపెల్లి గ్రామానికి చెందిన సింగారం పోశెట్టి పాము కాటుతో మరియు



అనారోగ్యంతో సుంకరి ముత్తన్న మృతి చెందడంతో వారి కుటుంబాన్ని లక్ష్మణచంద మండల కేంద్రంలో నిన్న మరణించిన బిర్కుల గంగన్న వారి కుటుంబాన్ని

నర్సాపూర్ (డబ్ల్యూ ) గ్రామంలోని అనారోగ్యంతో మృతి చెందిన నాంపల్లి మహేందర్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు పరామర్శించారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి,అల్లోల సురేందర్ రెడ్డి,మాజీ జడ్పిటీసీ ఓస రాజేశ్వర్,బోరిగాం మరియు చామనపెల్లి సర్పంచులు మల్లికార్జున్ రెడ్డి,అయిట్ల లక్ష్మి-సుదర్శన్ ,కనకాపూర్,మల్లాపూర్,లక్ష్మణచంద,చామనపెల్లి,పార్పెల్లి మాజీ సర్పంచులు నారాయణ,మేకల రాజేంధర్ యాదవ్,కేశం శ్రీనివాస్,గంగాధర్,రాజేందర్,నర్సాపూర్ మరియు పార్పెల్లి మాజీ ఎంపీటీసీలు గోవర్ధన్,గణేష్ పిఏ రాజు,బాబాపూర్ మరియు చామనపెల్లి ఉప సర్పంచులు సురేష్ రెడ్డి,గంగారెడ్డి,మహిపాల్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి:

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

**నిర్మల్ జిల్లా, అక్టోబర్01(మన మీ వార్త)**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారు.



గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన బడుల్లో అదనపు తరగతు గదుల నిర్మాణం, తాగునీటి వసతి కల్పన, మరుగుదొడ్లు, డ్రైనేజీ, నిర్మాణం మరమ్మత్తులు, ఇతర నిర్మాణ, మరమ్మత్తుల పనులు చేపట్టాలన్నారు. ఆయా పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులన్నీ నాణ్యవంతంగా చేపట్టడంతో పాటు, వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఈడబ్ల్యుఐడిసి డిప్యూటీ ఈఈ గంగాధర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో విషాదం.. రోడ్డు ప్రమాదంలో వ్యాపారి మృతి

మీ వార్త / కుత్బుల్లాపూర్ :



సినిమా చూసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్న దంపతులను వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన భర్త చికిత్స పొందుతూ మృతి చెందాడు.
పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 30న తెల్లవారుజామున 2 గంటల సమయంలో అర్జున్ సర్దా (38), తన భార్య గుర్జన్ సర్దా (34)తో కలిసి టీఎన్ఆర్ మాల్‌లో సినిమా చూసి ద్విచక్ర వాహనంపై సుచిత్ర నుంచి కొంపల్లి వైపు వెళుతున్నారు. సుచిత్రలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యూటర్న్ వద్ద వెనుక నుంచి వచ్చిన కారు వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టింది.
ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే సుచిత్రలోని రష్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అక్టోబర్ 1న సాయంత్రం 4.40 గంటలకు అర్జున్ సర్దా మృతి చెందాడు. ఆయన గత ఆరేళ్లుగా కొంపల్లిలో 'వీఎస్ మార్వాడి స్నాక్స్ సెంటర్' నిర్వహిస్తూ వ్యాపారం చేస్తున్నారు. ఘటనపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీడిమెట్లలో గంజాయి విక్రయిస్తున్న బీహార్ యువకుడి అరెస్ట్

మీ వార్త / కుత్బుల్లాపూర్ :



ఈజీ మనీ సంపాదించాలనే పేరాశతో గంజాయి విక్రయిస్తున్న బీహార్‌కు చెందిన ఫాస్ట్ ఫుడ్ మాస్టర్ సుభాష్ కుమార్ (26)ను జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి అతడి నుంచి 530 గ్రాముల గంజాయి, ఒప్పో ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల వివరాలు ప్రకారం జీడిమెట్ల సుభాష్ నగర్‌లోని రాజు బిల్డింగ్‌లో గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో ఎస్.ఐ డి. రామచంద్రయ్య, క్లూస్ టీమ్ మరియు మధ్యవర్తులతో కలిసి గురువారం గదిపై దాడి చేశారు. పోలీసులు తనిఖీ చేయగా మూలలో ఉన్న నల్లటి కవర్‌లో పూల మొగ్గలు, విత్తనాలతో కూడిన గంజాయితో పాటు ప్యాకింగ్ చేసే 25 ఖాళీ కవర్లు లభించాయి.
ఉపాధి కోసం ఎనిమిది నెలల క్రితం నగరానికి వచ్చిన సుభాష్ కుమార్.. బీహార్‌లోని శమన్ భగత్ అనే వ్యక్తి వద్ద కేజీ గంజాయిని రూ. 10 వేలకు కొనుగోలు చేసి జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో 100 గ్రాములను రూ. 3,000 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపాడు. ఇప్పటికే 470 గ్రాములను భార్గవ్ నాయుడు, అక్రమ్ భాషా, గిరి తదితరులకు అమ్మగా, మిగిలిన 530 గ్రాముల గంజాయిని విక్రయించేందుకు సిద్ధంగా ఉంచగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసుకొని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## 17 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడి.. వివాహవాగ్దానంతో వంచించిన యువకుడు

మీ వార్త / కుత్బుల్లాపూర్ :



ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి, 17 ఏళ్ల మైనర్ బాలిక పై యువకుడు దారుణానికి ఒడిగట్టిన ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది.
పోలీసులు వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 9వ తరగతి బాలిక (17) తరచూ జీడిమెట్లలోని తన అమ్మమ్మ, తాతయ్యల ఇంటికి వచ్చి వెళ్తుండేది. ఏడాది క్రితం పండుగ సమయానికి జీడిమెట్లకు వచ్చినప్పుడు, స్థానిక బేకరీలో పనిచేసే చింతల్ (అంబేద్కర్ నగర్) నివాసి మధు (22)తో ఆమెకు పరిచయం ఏర్పడింది. బాలికను ఎలాగైనా లొంగదీసుకోవాలని భావించిన మధు.. ప్రేమ, పెళ్లి పేరిట తీపి మాటలు చెప్పి నమ్మించాడు. తరచూ ఫోన్ సంభాషణలు జరుపుతూ, ఆమె జీడిమెట్లకు వచ్చినప్పుడల్లా కలుస్తుండేవాడు.
ఈ క్రమంలోనే గతేడాది మార్చి, మే, మరియు జూన్ నెలల్లో తన ఇంట్లో ఎవరూ లేని సమయం చూసుకుని, మాట్లాడాలనే నెపంతో బాలికను తన ఇంటికి పిలిపించాడు. బాలిక మొదట రావడానికి నిరాకరించినప్పటికీ, ఖచ్చితంగా పెళ్లి చేసుకుంటానని మాయమాటలతో నమ్మబలికి ఆమె ప్రమేయం లేకుండానే లైంగిక దాడికి పాల్పడ్డాడు.
ఇటీవల బాలిక ఫోన్‌ను పరిశీలించిన ఆమె పిన్ని మధుతో జరుగుతున్న సంభాషణల పై తీవ్ర అనుమానం వ్యక్తం చేశారు. నిలదీసి అడగ్గా.. మొదట భయపడిన బాలిక, ఆ తర్వాత తనకు జరిగిన ఘోరాన్ని కన్నీళ్లతో వివరించింది. బాధితురాలి బంధువులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు వేగవంతం చేసినట్లు సీఐ తెలిపారు.

## పరకాలలో దారుణం

- కూతురు మృతి.. తల్లికి తీవ్ర గాయాలు



పరకాల ప్రతినిధి మన మీ వార్త :



పరకాల పురపాలక సంఘం పరిధిలోని ఆకులవాడలో తల్లి, కూతురిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో కూతురు కోడెల సుగుణమ్మ (60) మృతిచెందగా, తల్లి కోడెల లక్ష్మక్క (86) తీవ్ర గాయాలతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.స్థానికుల కథనం ప్రకారం .. గురువారం సాయంత్రం కోడెల లక్ష్మక్క కుమారుడు కోడెల వీరాస్వామికి కొందరు ఫోన్ చేసి, మీ తల్లి, అక్క ఇంటి బయట కనిపించడం లేదని సమాచారం అందించారు. దీంతో వీరాస్వామి హుటాహుటిన ఇంటికి చేరుకుని చూడగా, తన అక్క సుగుణమ్మ రక్తపు మడుగులో పడి కనిపించినట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.పరకాల ఏసీపీ సతీష్‌బాబు, సీఐ ప్రవీణ్‌కుమార్ ఘటనాస్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. మృతురాలు సుగుణమ్మకు తలకు బలమైన గాయాలు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. గాయపడిన లక్ష్మక్కను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించేందుకు క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. పరకాల సిఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దయతో చేస్తున్నట్లు చెప్పారు.

# రూ.40 లక్షల వ్యయంతో స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్‌లైన్ పనులు ప్రారంభం

---రాఘవేంద్ర నగర్ కాలనీ వాసుల సమస్యకు పరిష్కారం: బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

బీరప్ప గడ్డ, అక్టోబర్ 1 ( మన మీ వార్త):

బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్‌లైన్ పనులు ప్రారంభమయ్యాయి. జగదీశ్వర్ రెడ్డి ఇంటి నుంచి వినాయక టెంపుల్ ఇరిగేషన్ నాలా వరకు చేపడుతున్న ఈ పనులను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎంఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాజ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాఘవేంద్ర నగర్ కాలనీలో వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానికులు చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల విజ్ఞప్తి మేరకు సమస్యకు శాశ్వత



పరిష్కారం కల్పించే ఉద్దేశంతో స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్‌లైన్ పనులు చేపట్టినట్లు చెప్పారు.
పైప్‌లైన్ నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, పనులు త్వరితగతిన పూర్తయ్యేందుకు కాలనీ వాసులు సహకరించాలని కోరారు. పనులు జరుగుతున్న సమయంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని



సూచించారు. ఎంఎంసీ ఉన్నతాధికారులు పనులను తరచూ పర్యవేక్షించి, నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు కృష్ణారెడ్డి, విఠల్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కృష్ణయ్య, గోవర్ధన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల సేవలు అభినందనీయం

: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

--- మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం

రామంతపూర్, అక్టోబర్ 1 ( మన మీ వార్త):

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా రామంతపూర్ నెహ్రూ నగర్ కమిటీ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు ఘన సత్కారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు చిన్నారుల సంరక్షణ, పోషణ, ప్రాథమిక విద్యతో పాటు మహిళలు, పిల్లల సంక్షేమానికి అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అన్నారు. వారి సేవలను గుర్తించి సత్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే భావనతో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని









పేర్కొన్నారు. బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు సమాజానికి అందిస్తున్న సేవలను ఎవరూ మరువలేరని అన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జగదీష్, కామేశ్వరరావు, తిండేరు హనుమంతరావు, దామోదర, వేముల తిరుపతయ్య, డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, సంకూరి కుమారస్వామి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పులికొండ నారాయణదాసు, కొంపల్లి ఉపేందర్, కల్మకల పండుగ సాయన్న లింగం, కందకట్ల దయాకర్ రెడ్డి, అల్లాడి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు







-- నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతలకంటి రాజు

-- డివిజన్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నాయకులతో కలిసి పరిశీలించిన నూతల కంటి రాజు

నాచారం, అక్టోబర్ 1 ( మన మీ వార్త):

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతలకంటి రాజు ఆధ్వర్యంలో డివిజన్‌లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.బాబా నగర్, రామ్ రెడ్డి కాలనీ, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో ఎలక్ట్రికల్ పోల్స్‌కు సంబంధించిన సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నూతలకంటి రాజు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల మధ్య ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, సంతోష్ రెడ్డి, సేవాదళ్ వెంకటేశ్, సునీల్ రెడ్డి, బండారి రఘు, ఫసియుద్దీన్, గద్ద క్రాంతి కిషోర్, శ్రీమంత్ గౌడ్, అబ్రహం, బాలరాజు, తస్లీం, శంకర్ గౌడ్, శ్రీధర్, హనీఫ్, జాఫర్, జావేద్, రాజశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సుజాత, మహిళా నాయకులు నజీమా, సనా, లక్ష్మి తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో డ్రైనేజీ సమస్యపై మహమ్మద్ రఫీక్ దృష్టి

బస్తీ బాటలో ప్రజల సమస్యలపై తక్షణ స్పందన

రామంతపూర్, అక్టోబర్ 1 ( మన మీ వార్త):



బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రామంతపూర్ బాలాజీనగర్‌లోని స్ట్రీట్ నంబర్--5లో నెలకొన్న రోడ్డు, డ్రైనేజీ సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ పరిశీలించారు. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకురాగా, సమస్య తీవ్రతను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ శ్వేత శ్రీతో కలిసి డ్రైనేజీ సమస్యపై వివరాలు తెలుసుకున్న రఫీక్, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అనంతరం సమస్యను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి, స్థానిక అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను వేగవంతం చేస్తామని, అతి త్వరలో శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తానని రఫీక్ తెలిపారు. ప్రజల సమస్యలే తమకు ప్రాధాన్యమని, పరిష్కారం లభించే వరకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, శివకుమార్, రాజు, అంజి, నాగరాజు, అలీమ్, జానీ, అశోక్ గంగాపుత్ర, రాజ్‌కుమార్, ఎండి షకీల్, ఎండి మతీన్, శివ, సాధన్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్లకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి

**– మాజీ కౌన్సిలర్, సీనియర్ సిటిజన్స్ సిటీ ఉపాధ్యక్షులు కేశవరం ఆంజనేయులు**

**మల్లాపూర్, అక్టోబర్ 1 ( మన మీ వార్త):**

సీనియర్ సిటిజన్ల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మల్లాపూర్ మాజీ కౌన్సిలర్, బీజేపీ సీనియర్ నాయకులు, సీనియర్ సిటిజన్స్ సిటీ ఉపాధ్యక్షులు కేశవరం ఆంజనేయులు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన "జాగో సీనియర్ సిటిజన్--చలో రవీంద్రభారతి" కార్యక్రమానికి మల్లాపూర్ నుంచి పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్లు తరలివెళ్లారు.
ఈ సందర్భంగా కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి అనుభవం, సేవలు, సూచనలు



భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.సీనియర్ సిటిజన్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాల ప్రయోజనాలు వారికి పూర్తిస్థాయిలో అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ సిటిజన్ల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమంపై సమాజంలో మరింత అవగాహన




కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని కేశవరం ఆంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, పేరేం సాగర్, రాజమల్లు, ఆంజనేయులు, ప్రేమ్ సాగర్, ఇంగయ్య, రామ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజారెడ్డి, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక

దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15- అక్టోబర్ 21 మధ్య ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో నైరుతి రుతుపవనాలు రాబోయే రెండు- మూడు రోజుల్లో ముగియనున్నాయని వెల్లడించింది. చెన్నైలోని పల్లికరణైలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో ఈశాన్య రుతుపవనాల అంచనాకు సంబంధించి వివిధ శాఖల ప్రతినిధులతో ఒక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఎండీ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర, తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ చంద్రమోహన్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈశాన్య రుతుపవనాలకు సంబంధించి ఐఎండీతో కలిసి చెన్నై వాతావరణ శాఖ ఇలాంటి సమావేశాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి.
ఈ కార్యక్రమంలో ఐఎండీ చీఫ్ మహాపాత్ర కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈశాన్య రుతుపవనాలు అక్టోబర్ 15- 21 మధ్య ప్రారంభమయ్యే ఛాన్స్ ఉంది. అదే సమయంలో నైరుతి రుతుపవనాలు మరో 2-3 రోజుల్లో ముగియనున్నాయి. ఈశాన్య రుతుపవనాల కాలంలో దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, దక్షిణ కేరళలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ నెలలో దక్షిణ తమిళనాడు, ఉత్తర తమిళనాడులోని కొన్ని ప్రాంతాలు, కేరళలోని కొండ ప్రాంతాల్లో సాధారణ లేదా సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. నవంబర్ చివరి వరకు ఎల్ నినో ప్రభావం బలంగా ఉంటుంది. రుతుపవనాల సమయంలో దక్షిణ ద్వీపకల్పంలోని చాలా ప్రాంతాలలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం చాలా బలంగా ఉంది. ఇది నవంబర్ చివరి వరకు బలంగా ఉండి, ఆ తర్వాత క్రమంగా తగ్గుముఖం పడుతుంది. అయితే ఈ ఎల్ నినో ప్రభావం 2027 మార్చి వరకు కొనసాగవచ్చు." అని మహాపాత్ర వ్యాఖ్యానించారు.

**'ఆ ప్రాంతాల్లో తుపాను ప్రభావం తక్కువ'**



ప్రస్తుతం ఎల్ నినో తటస్థ స్థితిలో ఉందన్నారు ఐఎండీ చీఫ్ మహాపాత్ర. అయితే రాబోయే కొద్ది నెలల్లో పాజిటివ్ దశకు మారుతుందని అంచనా వేశారు. తుపానుల దక్షిణ దిశగా ఏర్పడతాయని పేర్కొన్నారు. దీంతో దక్షిణ ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ వంటి దక్షిణ ప్రాంతాలపై తుపాను ప్రభావం తక్కువగా ఉంటుందన్నారు. వాతావరణ పరిస్థితులపై 2021 నుంచి ఐఎండీ కచ్చితమైన అంచనాలను వేస్తోందని చెప్పారు. 2016--2020 కాలంలో వాతావరణ శాఖ అంచనాల్లో లోపం 7.9 శాతంగా ఉండగా, 2021--2025 కాలంలో అది 2.2 శాతానికి తగ్గిందని గుర్తు చేసుకున్నారు. ఇది అంచనాల కచ్చితత్వంలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తుందని అన్నారు.

**అలా చేయడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించొచ్చు : చంద్రమోహన్**

ప్రకృతి వైపరీత్యాలను మనం పూర్తిగా నివారించలేకపోయినప్పటికీ సరైన స్పందన, ముందస్తు జాగ్రత్తల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తమిళనాడు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ చంద్రమోహన్ అభిప్రాయపడ్డారు. సమీకృత ప్రణాళిక, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, వివిధ రంగాల ఉమ్మడి కృషి కారణంగా గతంతో పోలిస్తే తమిళనాడులో విపత్తుల తీవ్రత క్రమంగా తగ్గిందని గుర్తు చేశారు. రుతుపవనాల సన్నద్ధత చర్యలకు వాతావరణ సూచనలే ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. గత 150 ఏళ్లలో భారత వాతావరణ శాఖ తన సూచనా సామర్థ్యాలను ఎంతో మెరుగుపరుచుకుందన్నారు. ముఖ్యంగా ఇప్పుడు గ్రామ స్థాయి వరకు కూడా కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించే స్థాయికి చేరుకుందని కొనియాడారు.
"తమిళనాడు డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ఏజెన్సీ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,400 ఆటోమేటిక్ వర్షమాపక యంత్రాలను, 100కు పైగా ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఈ ఏడాది మరో 1,000 వర్షమాపక యంత్రాలను ఏర్పాటు చేయనున్నాం. అలాగే భవిష్యత్తులో ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఒక వర్షమాపక యంత్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఈ సాంకేతికత సహాయక, పునరావాస చర్యలను ముందుగానే ప్రణాళిక చేసుకోవడంలోనూ, ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంలోనూ ఉపయోగపడుతుంది. ఈశాన్య రుతుపవనాలను ఎదుర్కొనేందుకు తమిళనాడు సీఎం విజయ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. " అని చంద్రమోహన్ స్పష్టం చేశారు.

# కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది

ప్రాణాలకు తెగించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ధైర్యసాహసాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. మచ్చర్‌ను 'హీరో'గా అభివర్ణించిన ప్రధాని దేశం మొత్తం స్మిత్‌ను చూసి గర్విస్తోందని పేర్కొన్నారు. ప్రమాదం ఎదురైన సమయంలో, తీవ్రంగా గాయపడినప్పటికీ ఇతరుల ప్రాణాలను రక్షించేందుకు మచ్చర్ గొప్ప ధైర్యసాహసాలను ప్రదర్శించారని కొనియాడారు. ఆయన తెగువ ప్రయాణికుల ప్రాణాలను కాపాడటంతో పాటు పెను విషాదాన్ని అడ్డుకుందన్నారు. ఆయన వేగంగా కోలుకుని, మరింత సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థిస్తున్నాన్నట్లు పేర్కొన్నారు. "కెప్టెన్ స్మిత్ మచ్చర్ ఒక హీరో. అత్యంత తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొంటూ, తీవ్రంగా గాయపడినప్పటికీ, ఇతరుల ప్రాణాలను కాపాడటానికి ఆయన అపారమైన ధైర్యాన్ని,





అచంచలమైన సంకల్పాన్ని ప్రదర్శించారు. ఆయన శౌర్యం వందలాది ప్రాణాలను కాపాడి, ఒక పెద్ద విషాదాన్ని నివారించింది. కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది. ఆయన త్వరగా కోలుకోవాలని, నూతన శక్తిని పొంది మంచి ఆరోగ్యంతో ఉండాలని ప్రార్థిస్తున్నాం." కెప్టెన్ స్మిత్ మచ్చర్ భార్య, తల్లిదండ్రులతో కూడా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యసాహసాలను, సమయస్ఫూర్తిని ప్రశంసించారు. అంతే కాకుండా ఆయన కుటుంబానికి భారతదేశం తరఫున సాధ్యమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. తన పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ విమానాన్ని కూల్చివేసే కుట్రను అడ్డుకోవడంలో ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించారని కొనియాడారు. మచ్చర్‌ను ట్రంప్ ఒక హీరోగా అభివర్ణించారు. ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో తాను మాట్లాడానన్న ట్రంప్ మచ్చర్‌కు సాయం చేసిన తోటి ప్రయాణికులను అభినందించారు. విమానం నడపడంలో ఎలాంటి అనుభవం లేని ఓ ఇజ్రాయెల్ ప్రయాణికుడు నిందితుడిని నిలువరించడంతో సాయపడ్డాడని ట్రంప్ తెలిపారు. ఆ ప్రయాణికుడు చేసిన సాహసం అద్భుతమని ట్రంప్ కొనియాడారు. "ఇది నమ్మశక్యం కాని కథ అని నేను అనుకుంటున్నాను. అయితే, ఈ సంఘటనపై నేను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సుదీర్ఘంగా మాట్లాడాను. కో-పైలట్ బహుశాఉగ్రవాది లేదా ఒక పిచ్చివాడై ఉండొచ్చని అనిపిస్తోంది. అతడు పైలట్ (కెప్టెన్ స్మిత్ మచ్చర్)ను కత్తితో పొడిచాడు. పైలట్ పరిస్థితి చాలా విషమంగా ఉంది. కానీ అతడు (మచ్చర్) అద్భుతమైన సమయస్ఫూర్తితో కాక్‌పిట్ తలుపు తెరిచాడు. ఒక రకంగా అతడు?? (మచ్చర్) ఒక హీరో అని చెప్పాలి. మీకు తెలుసు కదా కాక్‌పిట్ తలుపులు దృఢమైన ఉక్కుతో చేస్తారు. బయట నుంచి వాటిని ఎవరూ తెరవలేరు. ఆ స్థితిలో కూడా అతడు(మచ్చర్) కాక్‌పిట్ తలుపును తెరిచి గట్టిగా అరవగలిగాడు" దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ నగరానికి వెళ్తున్న విమానంలో ఈ ఘటన జరిగింది. విమానాన్ని కూల్చివేయడానికి ప్రయత్నించిన అతిడి కో-పైలట్ కెప్టెన్ మచ్చర్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ మచ్చర్ కాక్పిట్ తలుపును అన్‌లాక్ చేయగలిగారు. దీంతో ప్రయాణికులు, సహాయక సిబ్బంది వెంటనే దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విమానాన్ని దారి మళ్లించి సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ప్రస్తుతం కెప్టెన్ మచ్చర్ సౌదీ అరేబియాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉందని సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. విమానంలో ఉన్న ప్రయాణికుడు అల్మోగ్ ఇటాలీ ఘటన సమయంలో నెలకొన్న భయానక పరిస్థితిని వివరించారు. ఘర్షణ సమయంలో విమానం ఒక్కసారిగా కిందకు దూసుకెళ్లడంతో ప్రయాణికుల్లో ఆందోళన నెలకొందని చెప్పారు. విమానం 20 నుంచి 30 సెకన్ల పాటు తీవ్రంగా కుదుపులకు గురైందని, ఆ తర్వాత కొంత కుదుటపడిందన్నారు.

**భారత రాయబార కార్యాలయాల ప్రశంసలు**

కెప్టెన్ మచ్చర్ ధైర్యాన్ని ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా ప్రశంసించింది. కత్తిపోటుకు గురైన తర్వాత ఆయన ఎదురుతిరిగి పోరాడారని పేర్కొంది. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ కూడా కెప్టెన్ మచ్చర్‌కు సంఘీభావం తెలిపారు. విమానంలో ఉన్న వారి ఉమ్మడి ప్రయత్నాలను ప్రశంసించారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా కూడా మచ్చర్ ధైర్యాన్ని కొనియాడారు. ఇదిలా ఉండగా ప్రముఖ విమానయాన సంస్థ ఫ్లైదుబాయ్ ఇజ్రాయెల్‌కు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే తన అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సమాచారం.

## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

## ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియపై రాజకీయం దుమారం రేగుతోంది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం ప్రశ్నల వర్షం కురిపించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఆన్‌లైన్ ఫారం- 6 మార్పులపై ఎక్స్ వేదికగా ప్రశ్నలు లేవనెత్తారు. "ఆన్‌లైన్ ఫారం-6లో జరిగిన మార్పులు చట్టవిరుద్ధంగా జరిగాయి. ఈ విషయాన్ని ఎన్నికల సంఘంలోని కమిషనర్లే స్వయంగా చెప్పారు. ఆ మార్పులు చేయాలని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ను ఎన్నికల సంఘంలో ఎవరు ఆదేశించారు దీనిపై టీసీఎస్ సంస్థలో ఎవరు సంతకం చేశారు? ఈ మార్పులు చేయడానికి ఆ సంస్థపై ఎవరైనా ఒత్తిడి తీసుకొచ్చారా?"

**డిక్లరేషన్ ఫారాన్ని ఉపసంహరించుకున్న ఈసీ**

ఈసీఐనెట్ పోర్టల్‌లోని ఆన్‌లైన్ ఫారం- 6లో, మునుపటి ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాకు సంబంధించిన ఒక అదనపు ప్రకటనను చేర్చారు. ఆ ప్రకటన ప్రకారం, దరఖాస్తుదారు పేరు గానీ, వారి తల్లిదండ్రులు లేదా తాతముత్తాతల పేర్లు గానీ మునుపటి ఎస్ఐఆర్ జాబితాలో ఉన్నాయా? లేదా? అనే సమాచారాన్ని ఈసీ కోరింది. దీంతో ఈ అంశంపై రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఫారం- 6 గురించి ఈసీ ఇటీవల కీలక ప్రకటన చేసింది. ఎస్ఐఆర్ పూర్తైన రాష్ట్రాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే ఓటర్లు ఇక నుంచీ ఫారం-6కు అదనంగా డిక్లరేషన్ ఫారాన్ని ఈసీ ఉపసంహరించుకుంది.

## రక్తదానం మరొకరి జీవితానికి ప్రాణదానం : జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమకుమార్




**కూకట్పల్లి అక్టోబర్ 01 మన మీ వార్త**

కూకట్ పల్లి నియోజకవర్గం లో కూకట్ పల్లి లో రామ్ దేవ్ రావు హాస్పిటల్ సీఈఓ యోబు ఆహ్వానం మేరకు నేడు వీకేఆర్ ట్రస్ట్ బ్లడ్ క్యాంపు కార్యాలయంలో జనసేన తెలంగాణ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్వయంగా పాల్గొని రక్తదానం చేసిన యువకులను, జనసైనికులను అభినందించారు.
ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ సమాజంలో అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి ఈ రక్తదాన శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,వేముల మహేష్,గోపి కృష్ణ, వీర మహిళ శిరీష , హాస్పిటల్ మేనేజర్ కల్పన మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హుడా ఆధ్వర్యంలో చేపట్టిన పార్కు పనులను త్వరగా పూర్తి చేయండి

**– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్పల్లి అక్టోబర్ 01 మన మీ వార్త**



కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ 9 వ ఫెస్ లో హుడా ఆధ్వర్యంలో చేపట్టిన పార్క్ పనులను త్వరగా పూర్తి చేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హుడా కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను కోరారు. గురువారం నానక్ రామ్ గూడలోని హెచ్ఎండిఏ కార్యాలయంలో కమిషనర్ ను కలిసి కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రధానంగా కెపిహెచ్బి కాలనీ 9 వ ఫేస్ లో హౌసింగ్ బోర్డు కు చెందిన సుమారు రెండున్నర ఎకరాల స్థలాన్ని పార్క్ నిర్మాణం కోసం అప్పటి మంత్రి కేటీఆర్ సహకారంతో కేటాయింపజేయడం జరిగిందని తెలిపారు. హుడా ఆధ్వర్యంలో పార్క్ నిర్మాణం కోసం పనులను చేపట్టినప్పటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా పనులను మాత్రం పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదో ఫేస్ వద్ద పార్క్ పనులను త్వరగా పూర్తి చేస్తే చుట్టుపక్కల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే కొంతమేరకు పనులను పూర్తి చేశారని మిగతా పనులకు కూడా త్వరగా అయ్యేలా చూడాలని సూచించారు. స్పందించిన హుడా కమిషనర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పార్క్ పనులను పూర్తి చేయిస్తామని తెలిపారు.

# హైదరాబాద్‌లో పాకిస్థాన్ కాస్మోటిక్స్
## రూ.7 లక్షల విలువైన ఉత్పత్తులు స్వాధీనం



హైదరాబాద్‌లో పాకిస్థాన్ దేశానికి చెందిన కాస్మోటిక్స్ ఉత్పత్తుల క్రయ విక్రయాలు కలకలం రేపాయి. హైదరాబాద్‌లో టాస్క్‌ఫోర్స్, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ అధికారులు సంయుక్తంగా జరిపిన దాడుల్లో సుమారు రూ.7 లక్షల విలువైన పాకిస్థాన్ కాస్పోటిక్స్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి, హబీబ్‌నగర్ ప్రాంతాల్లోని బ్యూటీ లేడీస్ ఎంపోరియం, బ్యూటీ క్వీన్ షాప్, ఎస్.జె. మెడికల్ షాప్‌లలో ఈ తనిఖీలు చేశారు. స్వాధీనం చేసుకున్న వాటిలో గోరీ, చాందినీ, ఫైజ్, నావియా, గోల్డెన్ పెర్ల్, నూర్ గోల్డ్, అర్జ్యూ, ఫేస్‌ఫ్రెష్, ఫక్రా గోల్డ్ తదితర బ్రాండ్లకు చెందిన స్కిన్-వైటెనింగ్ క్రీమ్స్, సబ్బులు ఉన్నాయి. వీటిని భారత్‌లోకి దిగుమతి చేసుకునేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్, అనుమతులు లేవని జణూజూ అధికారులు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ జోనల్ కార్యాలయానికి చెందిన డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు డాక్టర్ శ్రీధర్ మిట్టపల్లి, అంజన్ గౌడ్ ఈ అనధికారిక ఉత్పత్తులను పరిశీలించారు.

**భార లోహాలు ఉండే అవకాశం**

సీడీఎస్‌సీవో, డీసీజీఐ జారీ చేసిన ఉత్తర్వులలోని అనధికారిక ఉత్పత్తుల జాబితాలో ఇక్కడ స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో పరిమితికి మించి భార లోహాలు ఉండే అవకాశం ఉందని, వినియోగదారుల ఆరోగ్యానికి హానికరమైన విషపూరిత ప్రభావాలు కలిగించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రాథమిక విచారణలో ముంబైకి చెందిన ఓ డీలర్, సప్లయర్ ద్వారా పాకిస్థాన్ కాస్మోటిక్స్ హైదరాబాద్‌కు చేరుతున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక వ్యాపారులు సరైన బిల్లులు, ఇన్వాయిస్‌లు లేకుండానే ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందని అధికారులు తెలిపారు. అదనంగా ఓ గోడౌన్‌లో కూడా వీటికి సంబంధించిన స్టాక్ ఉన్నట్లు గుర్తించి వాటి వివరాలను కూడా అధికారులు సేకరిస్తున్నారు.

**నిందితులపై పలు సెక్షన్ల ప్రకారం కేసులు**

ఈ వ్యవహారంలో మహ్మద్ ఫజల్, మహ్మద్ అయాన్, మహ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ అబిద్ అలీ, సయ్యద్ ఇస్మాయిల్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సంతోష్‌నగర్‌లోని మదీనా కాస్మోటిక్ దుకాణంలో కూడా ఇలాంటి ఉత్పత్తులు లభించినట్లు పోలీసులు తెలిపారు. బీఎన్?ఎస్? 123, 318(4)సెక్షన్లతో పాటు డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్‌లోని 18-జ, 27-ూ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ముంబై సప్లయర్‌తో పాటు సప్లై చైన్‌లో ఉన్న ఇతర వ్యక్తులు, కాస్మోటిక్స్ దిగుమతి మార్గాలు, ఆర్థిక లావాదేవీలు, గోడౌన్‌లలోని అదనపు నిల్వలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సరైన అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా ఇతర దేశాల కాస్మోటిక్స్‌ను విక్రయించవద్దని పోలీసులు సూచించారు. ఇలాంటి సమాచారం ఉంటే డయల్-112కు తెలియజేయాలని తెలిపారు.

# ‘మా భర్తల్ని ప్రభుత్వమే రక్షించాలి’
## రష్యా యుద్ధ భూమిలో నరకం చూస్తున్న నిజామాబాద్ వాసులు



సులువైన పని, రూ.లక్షల్లో వేతనం అంటే ఎవరు మాత్రం కాదంటారు. కుటుంబ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని భార్యాపిల్లల్ని వదిలేయాల్ని వస్తుందని తెలిసినా వెళ్లేందుకు సిద్ధమయ్యారు ఆ నలుగురు. పొట్టకూటి కోసమని ఏజెంట్ల మాయమాటలు నమ్మి రష్యాకు ప్రయాణమయ్యారు. తీరా అక్కడికి వెళ్లాక యుద్ధ భూమిలో సైనికులుగా మారి నానా తిప్పలు పడుతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని క్షణమొక యుగంలా బతుకీడుస్తున్నారు.

**బలవంతంగా ఆర్మీలోకి**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన భూక్యా రవీందర్, మెగావత్ ప్రకాశ్, సిర్పు అశోక్, మహమ్మద్ అఫ్జల్‌ఖాన్‌లు ప్రస్తుతం రష్యాలో అష్టకష్టాలు పడుతున్నారు. మెదక్, కామారెడ్డి జిల్లాలకు చెందిన ఇద్దరు ఏజెంట్లు గ్యాస్ కంపెనీలో ఉద్యోగాలని చెప్పి ఈ నలుగురిని రష్యాకు పంపించారు. అక్కడి కంపెనీ 2 నెలలకు రూ.2 లక్షల చొప్పున వేతనాలు ఇచ్చింది. ఆ తర్వాత వారికి పనిలేదని చెప్పింది. వీరి అవసరాన్ని ఆసరా చేసుకుని అక్కడ ఉంటున్న కృష్ణ, ఎల్లయ్య, గౌరవ్?లు రష్యా సైన్యంలో తోటపని, వంట, క్లీనింగ్? పని ఉందంటూ నమ్మించారు. కానీ వారికి రష్యా పౌరసత్వం ఇప్పించి సైన్యానికి అమ్మేశారు. ఇష్టపూర్వకంగానే చేరుతున్నట్లు బలవంతంగా వీడియో రికార్డు చేయించారు. ఇటీవల ఫోన్ ద్వారా వారి భార్యలకు తమ ఆవేదనను వెల్లడించారు.

**ఏడుస్తూ వాయిస్ రికార్డు**

‘నేను ఈ యుద్ధంలో బతుకుతానో, లేదోనని భయమేస్తుంది. నాతో పాటు మరికొంత మందిని ఉక్రెయిన్? సరిహద్దుకు తరలిస్తున్నారు. ఈ మధ్యాహ్నం భోజనం పెట్టలేదు. తాగటానికి నీళ్లు కూడా లేవు. నా గొంతు ఎండిపోతుంది. ఈ అడవిలో ఎటు తీసుకెళ్తున్నారో తెలియటం లేదు. అసలు నేనేం తప్పు చేశాను. అందరినీ జాగ్రత్తగా చూసుకోండి. నా కోసం అల్లాను ప్రార్థించండి’ అంటూ ఏడుస్తూ అఫ్జల్?ఖాన్? తన భార్యకు వాయిస్ రికార్డు పంపించాడు.

**ఇదే చివరి కాల్ అవుతుందేమో**

‘ఈ అడవి ప్రాంతంలో మందుపాతరలు పెట్టారు. వాటిని తప్పించుకుని తిరుగుతున్నాం. మాకు కొద్ది దూరంలో డ్రోన్‌ల వర్షం కురిపిస్తున్నారు. ప్రతిరోజూ ఎంతో దూరం నడుస్తున్నాం. తినటానికి తిండి లేదు. తాగటానికి నీళ్లు లేవు. అధికారులు ఫోన్‌లు తీసుకుంటున్నారు. ఇదే నా చివరి కాల్?అవుతుందేమో’ అని భూక్యా రవీందర్ వారం కిందట భార్య అనూషతో ఫోన్‌లో మాట్లాడారు.

**యుద్ధంలో ఫ్రంట్‌లైన్ వారియర్లుగా వీరే**

వీరితో పాటు సుమారు 1500 మంది రష్యా సైన్యంలో ఉన్నారని తెలిసింది. వీరికి తుపాకులు, బాంబుల వినియోగంపై శిక్షణ ఇస్తున్నారు. ఇలాంటి వారినే యుద్ధంలో ఫ్రంట్‌లైన్ వారియర్లుగా పంపి వారి వెనక రష్యా సైన్యం ఉంటోంది. తెలంగాణ, పంజాబ్‌తో పాటు ఇతర రాష్ట్రాల వారు కూడా ఏజెంట్లుగా ఉన్నారు. ఈ ఏజెంట్లంతా అక్కడి సైనికులతో ఒప్పందం కుదుర్చుకుని అధిక మొత్తంలో డబ్బు సంపాదించుకుంటున్నారు. అయితే ఇలా సైన్యంలో చేరే వారికి నెలకు రూ.4 లక్షల జీతం ఇస్తారు. కానీ ఇందులో రూ.2 లక్షలు ఏజెంట్లే తీసుకుంటున్నారని సమాచారం. “నా దగ్గర ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి మరీ ఆ డబ్బులతో నా భర్తను రష్యాకు పంపించాను. కానీ ఏజెంట్? నా భర్తను బలవంతంగా సైన్యంలో చేర్పించాడు. అక్కడ చిత్రహింసలు పెడుతున్నారని నా భర్త ఏడుస్తూ చెబుతున్నాడు. నేను దివ్యాంగురాలిని, ఇద్దరు పిల్లలతో నేను ఎలా బతకాలి? ఉన్నతాధికారులు నా భర్తను కాపాడాలి’

**కొనసాగుతున్న సంప్రదింపులు**

భారతీయులను విడుదల చేసేందుకు రష్యాతో సంప్రదింపులు జరుపుతున్నామని కేంద్రం తెలియజేసింది. కొంతమంది భారత పౌరసత్వాన్ని ఇష్టపూర్వకంగా వదిలి అక్కడి సైన్యంలో చేరుతున్నారని తెలిపింది. మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండా రష్యా మిలిటరిలోకి వెళ్తున్నారని పేర్కొంది. అయితే కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దగ్గర నమోదు కానీ ఏజెంట్లతో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. “నాలుగు రోజుల కిందట మా ఆయన నాకు ఫోన్? చేశారు. ఇష్టం లేకున్నా ఆయన చేతికి తుపాకీ ఇచ్చారని, చుట్టూ బాంబులు పడుతున్నాయన్నారు. ప్రతిరోజూ చాలా దూరం నడుస్తున్నానన్నారు. మళ్లీ నీకు ఫోన్ చేస్తానో లేదో ఇదే చివరి కాల్ అవుతుందేమోనని అన్నారు. ఎలాగైనా రాష్ట్ర ప్రభుత్వం మా ఆయన్ను రక్షించాలి”

**ముగ్గురు కూతుళ్లతో ఎలా బతకాలి?**

‘ఇక్కడి ఏజెంట్ నా భర్త దగ్గరి నుంచి రూ.2.40 లక్షలు తీసుకుని రష్యాకు పంపించాడు. మా ఆయన ఎక్కడ ఉన్నాడో తెలియదు. నెల రోజుల నుంచి నాకు ఫోన్? చేయటం లేదు. మాకు ముగ్గురు కుమార్తెలు. వారిని ఎలా పోషించాలో అర్థం కావడం లేదు. మా కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి’ అని మెగావత్? ప్రకాశ్? భార్య సునీత ఆవేదన వ్యక్తం చేశారు.

# స్కూళ్ల ప్రాంగణాల్లో జంక్ ఫుడ్స్.. ఊబకాయానికి హైవే రూట్



హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పరిసరాల్లో అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల రూపంలో ఒక ఆరోగ్య ప్రమాదం పొంచి ఉంది. పాఠశాల ప్రాంగణాలు, వాటికి 50 మీటర్ల పరిధిలో కొవ్వు, చక్కెర, ఉప్పు అధికంగా ఉండే ఆహార పదార్థాల అమ్మకం, ప్రకటనలకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయడం లేదు.

ముగ్గురిలో ఒకరు అధిక బరువుతో ఉన్నారు

ప్యాకేజ్ చేసిన, అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల వినియోగం పెరగడం, శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల, పాఠశాలకు వెళ్లే ప్రతి ముగ్గురు పిల్లలలో ఒకరు తమ వయస్సు, ఎత్తుకు తగిన దానికంటే ఎక్కువ బరువుతో ఉన్నారని, వారిలో కొందరు ఊబకాయంతో బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. హైదరాబాద్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ గతంలో నిర్వహించిన ఒక సర్వేలో, 30 శాతం పిల్లల లంచ్‌బాక్స్‌లలో అధికంగా జంక్ ఫుడ్ ఉన్నట్లు వెల్లడైంది.

**వ్యాధుల బారిన చిన్నారులు**

చాలా మంది పిల్లలు చిన్న వయస్సులోనే అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, కాలేయ సమస్యలు, టైప్-2 డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ప్యాక్ చేసిన, అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల వినియోగం, అధిక స్క్రీన్ సమయం మొబైల్ ఫోన్లు, టెలివిజన్లు, కంప్యూటర్లు, ఆరుబయట ఆటలు లేకపోవడం వల్ల శారీరక శ్రమ తగ్గిపోతోంది. ఇది పిల్లల సహజ ఆకలి నియంత్రణకు భంగం కలిగిస్తుందని, దీనివల్ల వారు అధిక కేలరీలు తీసుకుంటారని వైద్యులు చెబుతున్నారు. పిల్లలకు ప్యాకేజ్డ్, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు విచ్చలవిడిగా అందుబాటులో ఉండటం అత్యంత ప్రమాదకరం. పొంచి ఉన్న ఈ ముప్పును అరికట్టకపోతే, అది పిల్లలలో ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. పాఠశాలల చుట్టూ 50 మీటర్ల పరిధిలో అటువంటి వస్తువుల అమ్మకాలను నిషేధించాలి. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలి. పిల్లలు ప్రతిరోజూ కనీసం ఒక గంట పాటు శారీరక వ్యాయామం చేసేలా పాఠశాలలు చర్యలు తీసుకోవాలి

**స్కూళ్ల చుట్టూ ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల దుకాణాలు**

పాఠశాలల పరిసరాల్లో చక్కెర, ఉప్పు, కొవ్వు అధికంగా ఉండే ఆహార పదార్థాలు సులభంగా లభించడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. నగరంలోని దాదాపు 80-90 శాతం పాఠశాలల్లో ఈ పరిస్థితి నెలకొని ఉంది. విద్యార్థులు ఇంటి నుంచి డబ్బు తెచ్చుకుని, భోజన విరామ సమయంలో ఈ వస్తువులను కొనుగోలు చేయడానికి బయటకు వెళ్తున్నారు. గతంలో, ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ ఆధ్వర్యంలో ‘లెట్స్ ఫిక్స్ అవర్ ఫుడ్’ (ఎల్ఎఫ్ఓఎఫ్) కార్యక్రమం ప్రారంభించారు. ఆహార ప్యాకెట్లపై చక్కెర, ఉప్పు, కొవ్వు స్థాయిలను స్పష్టంగా సూచించడానికి ఫ్రంట్-ఆఫ్-ప్యాక్ న్యూట్రిషన్ లేబులింగ్ (ఎఫ్ఓపీఎన్ఎల్)ను అమలు చేయాలని ఇది సిఫార్సు చేసింది. కనీస ప్రమాణాలను పాటించకపోవడమే కాకుండా, స్థానికంగా తయారు చేసిన ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు పాఠశాలల చుట్టూ ఉన్న చిన్న దుకాణాలలో అమ్ముడవుతున్నాయి.

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు

సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. హైదరా బాద్ జగ్జీవన్‌రామ్ భవన్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్‌కు సంబంధించిన అంశాలను సుదర్శన్ రెడ్డి వివరించారు. ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసిందన్నారు. సర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో ఫామ్-6తో పాటు డిక్లరేషన్ తీసుకోవాలని ఈసీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

**65 లక్షల మంది సమాధానం ఇచ్చారు**

సర్ నోటీసులు అందిన వారి వద్దకే బీఎల్‌వోలు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటారని సుదర్శన్? రెడ్డి తెలిపారు. నోటీసులు అందిన కుటుంబసభ్యులు అందరూ ఉండాల్సిన అవసరంలేదని, ఒకరు వివరాలు ఇస్తే సరిపోతుందని వివరించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈసీ ఈ మార్పులు చేసిందని చెప్పారు. మూడు లక్షల మందికి సంబంధించిన నోటీసులకు సమాధానాలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. నోటీసులకు 65 లక్షల మంది సమాధానం ఇచ్చినట్లు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఇంకా 54లక్షల మందిని తుది జాబితాలోకి తీసుకున్నామని నవంబర్ 5వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.

**ఖైరతాబాబాద్‌లో 20 శాతం మాత్రమే**

బీఎల్‌వోలు ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీలకు చెందినవారు కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశంలేదని ఆయన తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80వేల మంది ఓటర్లకు నోటీసులు వచ్చామని ఇప్పటి వరకు 20శాతం మంది నుంచి మాత్రమే సమాధానాలు వచ్చాయని వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుంది

-మొదటిపేజీ తరువాయి

అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుందని దుయ్యబట్టారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా ఇలాగే మాట్లాడి ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని కిషన్?రెడ్డి అన్నారు. “ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. ప్రజలను అన్ని రకాలుగా విభజించే అలవాటు కాంగ్రెస్ పార్టీకే ఉంది. ప్రజలను ప్రాంతాల వారీగా విభజించి వైషమ్యాలు సృష్టించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి మాట్లాడారు. హిందువులు, జైనులు, సిక్కులు అన్ని మతాల వారు శివుడిని కొలుస్తారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కులాలు, మతాలు, భాష పేరుతో, ఉత్తర, దక్షిణం వేరు అంటూ కాంగ్రెస్ విభేదాలు సృష్టిస్తోంది. రాహుల్ గాంధీ ఇదే తరహాలో పార్లమెంట్‌లో గతంలో వ్యాఖ్యలు చేశారు. ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా హిందువులంటే మీకెందుకు చులకన సోనియాగాంధీ కుటుంబానికి బానిస అని రేవంత్‌రెడ్డి చెప్పుకుంటున్నారు”

**రాముడిని బీజేపీ చోరీ చేసిందన్న రేవంత్ రెడ్డి**

అస్సాంకు చెందిన ప్రతిదిన్ అనే పత్రిక నిర్వహించిన సదస్సులో రేవంత్ ?రెడ్డి మాట్లాడుతూ, దక్షిణాది వారు ద్రవిడులని, ఉత్తరాది వారు ఆర్యన్‌లు అని, తాము శివభక్తులమైతే ఉత్తరాది వారు రామభక్తులని వ్యాఖ్యానించారు. అందుకే రాముడిని బీజేపీ చోరీ చేసిందని, ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నాయకులంతా ఎక్కడైనా జైశ్రీరామ్ అంటారే తప్ప, హరహర మహాదేవ్ అని అనరని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. శివుడు పేదల దేవుడైతే, రాముడు ధనికుల దేవుడని వ్యాఖ్యలు చేసిన రేవంత్?రెడ్డి, బీజేపీని ధనవంతుల పార్టీగా అభివర్ణించారు. దక్షిణాదిలో శివారాధన ఎక్కువగా ఉండటం వల్లే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని సీఎం అన్నారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై సస్పెన్స్

-మొదటిపేజీ తరువాయి

‘సర్’ అనంతరం తుది ఓటర్ల జాబితాను వచ్చే నెల 9న ప్రకటిస్తారు. ‘సర్’ విచారణ గడువును మరోసారి పొడిగించే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఓటర్ల తుది జాబితా ప్రకటించే వరకు ఖైరతాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నికకు వెళ్లే పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలోనే ఖైరతాబాద్ ఎన్నిక ఎప్పుడు ఉంటుందని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక నిర్వహించడానికి కారణమిదే**

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్, ఆ తరువాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. దానం నాగేందర్ పార్టీ ఫిరాయించినా ఆయనపై చర్యలు తీసుకోకుండా గతంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిటిషన్లను కొట్టివేశారని బీఆర్ఎస్ పేర్కొంది. స్పీకర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ బెంచ్, స్పీకర్ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దానం నాగేందర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పును ఇచ్చింది. ఎమ్మెల్యేగా అనర్హుడని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు ప్రకటించి, ఉప ఎన్నిక నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ అయ్యాయి. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ దానం పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ సందర్భంగా కోర్టు రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం) నిబంధనలను గుర్తు చేస్తూ వ్యాఖ్యలు చేసింది.

## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలు

-మొదటిపేజీ తరువాయి

వర్షాభావంతో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. కరవు ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రైతు సంఘాలతో పాటు వివిధ రంగాల నిపుణులతో భేటీలు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో ఉన్న ఎల్‌నినో పరిస్థితులు చేపట్టాల్సిన ఉపశమన చర్యలపై సలహాలు సూచనలు స్వీకరిస్తారు. కరవు మండలాల ప్రకటనతో పాటు రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రివర్గం విజ్ఞప్తి చేసింది. త్వరలోనే మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని నివేదించనున్నారు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారు. ఈ సీజన్లో దాదాపు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని సివిల్ సప్లయిస్ విభాగం అంచనా వేసింది. కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రివర్గం అధికారులకు సూచించింది.

**విద్యుత్ కోత లేకుండా సరఫరాకు నిర్ణయం**

ఎల్‌నినో పరిస్థితులతో రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో సాధారణంగా ఒక్క రోజుకు 15000 మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా ఈ సీజన్లో అది రికార్డు స్థాయిలో 19892 మెగావాట్ల పీక్ డిమాండ్?కు చేరింది. అంటే దాదాపు 20 వేల మెగావాట్లకు చేరింది. గత ఏడాది మొత్తంలో 16613 మెగావాట్ల గరిష్ట వినియోగం నమోదైంది. అందుకే విద్యుత్తు డిమాండ్?కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, తగినంత విద్యుత్తు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోత లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, డిమాండ్ మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది. ఇందులో 3,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు, 4000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, 800 మెగావాట్ల పవన విద్యుత్తు యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలపై మంత్రివర్గం చర్చించింది. కేంద్ర నిబంధనల మేరకు బిడ్డింగ్ విధానంలో ఈ ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించింది.

# నిర్మల్ లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన సిబియస్ చందన బ్రదర్స్ షాపింగ్ మాల్

**తెలంగాణలో 7వ షోరూం**

**అక్టోబర్ 1 నుండి 5వరకు అదిరిపోయే ఆఫర్స్**

**సందడి చేసిన సినీనటి అందాల తార ఐశ్వర్య రాజేష్**



**నిర్మల్ :** నిర్మల్ సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) ప్రారంభోత్సవం జన సందోహంతో ఘణంగా జరిగింది. ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్ ప్రారంభించారు. అందరికి అందుబాటు ధరలలో వన్ స్టాప్ మాల్ సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) నిర్మల్,బోయివాడ,నటరాజ్ నగర్ లో ప్రారంభించబడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. షోరూం మేనేజింగ్ డైరెక్టరు జానా సురేష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల అనుబంధ సంస్థ తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించిన ప్రతి చోటా అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రజల మన్ననలతో నెం.1 షోరూంగా నిలుస్తుండడం తమకు ఎంతో ఉత్సాహాన్ని,మరిన్ని ప్రదేశాలలో ప్రారంభించాలనే ప్రోత్సాహాన్ని అందిస్తుందని,నిర్మల్ విషయంలోనైతే షోరూం తీర్చిదిద్దడంలో గాని,ఇక్కడి ప్రజల అభిరుచికి సరిపడే వస్త్రాలు ఎంపిక చేయడంలోగాని ప్రత్యేక శ్రద్ధ పెట్టడంవలన ఇక్కడి కస్టమర్ల అభిమానాన్ని మరింత వేగంగా పొందుతామనడంలో తమకు అపారమైన నమ్మకంమందని తెలియజేసారు.అన్ని ఆదాయ వర్గాలకూ అందుబాటు ధరలలో నాణ్యమైన సంప్రదాయ వస్త్రాలనూ అలానే మోడ్రన్ ఫ్యాషన్లనందించడంలో మరింత ముందుటామని అదే తమ విజయ రహస్యమని తెలియజేసారు.ప్రారంభోత్సవ మరియు దసరా, దీపావళి వేడుకల సందర్భంగా అన్ని రకాల వస్త్రాలపై తగ్గింపు ధరలతో మా కస్టమర్స్ కి అందుస్తున్నాము అని అన్నారు.ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ తాము సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) ప్రారంభోత్సవంలో భాగం కావడం ఎంతో సంతోషకరమని,ఎందుకంటే నిర్మల్ లో ప్రతి చిన్న అవసరానికి,అది ఇంట్లో ఏ ఫంక్షన్లకైనా,షూటింగ్ కాస్ట్యూంలకైనా తాము మొదటిగా వెళ్ళేది సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) కేనని,ఇక్కడ లభించే డిజైన్లూ-వెరైటీలూ వేరెక్కడా లభించవని,అందుకే ఇది హైదరాబాదీల ఫేవరిట్ షోరూంగా మారిందని అన్నారు.ఇక మొదటిగా తామే షాపింగ్ చేయాలని వచ్చిన కస్టమర్ల ఆనందానికైతే హద్దేలేకుండా పోయింది ముఖ్యంగా స్త్రీల సంతోషం పట్టనలవికాకుండా ఉంది.ప్రారంభోత్సవ ఆఫర్లతో అతి తక్కువ ధరలతో ఉన్న చీరలను చూసి మురిసిపోతూ షాపింగ్ బుట్టలలో చీరలను నింపేయడం ప్రతి ఫ్లోర్లోనూకనిపించింది.

# ఎగువ మానేరు 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేయాలి

**సుమారు లక్ష ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించాలి**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎగువ మానేరు ప్రాజెక్టు పరిరక్షణ సమితి వినతి**

**మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం**




**రాజన్న సిరిసిల్ల :** ఎగువ మానేరు 9వ ప్యాకేజీ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయడంతో సుమారు లక్ష ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించాలని ఎగువ మానేరు ప్రాజెక్టు పరిరక్షణ సమితి కోరింది. ఈ మేరకు సమితి ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని సమితి పేర్కొంది. అనంతరం ప్రాజెక్టు రూపకల్పనలో మార్పులు చోటుచేసుకుని కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలుగా పనులు కొనసాగాయని తెలిపింది. అయితే ఎగువ మానేరు ప్రాంతానికి అత్యంత కీలకమైన 9వ ప్యాకేజీ పనులు పూర్తిస్థాయిలో ముందుకు సాగకపోవడంతో సిరిసిల్ల ప్రాంత రైతులు సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. 9వ ప్యాకేజీ పూర్తయితే సుమారు లక్ష ఎకరాల సాగుభూమికి శాశ్వతంగా నీటి ప్రయోజనం కలిగే అవకాశం ఉందని వివరించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల ప్రాంత పర్యటన సందర్భంగా ఎగువ మానేరు ప్రాజెక్టును స్వయంగా పరిశీలించి, 9వ ప్యాకేజీ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసి నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేసింది. తన చేతుల మీదుగా పనులను ప్రారంభిస్తే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొంది. అదేవిధంగా ఎగువ మానేరు కుడి,ఎడమ కాలువల పరిస్థితిని పరిశీలించి దెబ్బతిన్న లైనింగ్ పనులను పునరుద్ధరించాలని కోరింది. నీటి వృథాను అరికట్టి అందుబాటులో ఉన్న నీటిని రైతుల పొలాలకు సమర్థవంతంగా అందించేలా కాలువ వ్యవస్థను ఆధునీకరించాలని సూచించింది. పర్యాటకంగా అభివృద్ధి చేయాలిఎగువ మానేరు కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాకుండా ప్రకృతి అందాలతో కూడిన ప్రాంతమని సమితి పేర్కొంది. రిజర్వాయర్ పరిసరాలను సుందరీకరించి పర్యాటక సదుపాయాలను అభివృద్ధి చేయాలని కోరింది. వ్యూ పాయింట్లు,వాకింగ్ ప్రాంతాలు,అవసరమైన చోట్ల బోటింగ్ తదితర సౌకర్యాలను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది. దీంతో వ్యవసాయాభివృద్ధితో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపింది. ఈ ప్రాంత రైతుల సాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని 9వ ప్యాకేజీ పనులకు నిధులు మంజూరు చేసి వేగవంతం చేయడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఎగువ మానేరు ప్రాజెక్టు పరిరక్షణ సమితి ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం ముఖ్యమంత్రిని కోరారు.

# నల్లమల అడవుల్లో ప్లాస్టిక్ నిషేధం




**రుద్రవరం :** రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం నల్లమల అడవుల్లో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించినట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాలటైగర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి చైతన్య కుమార్ ఆదేశాల మేరకుసబ్ డీఎఫ్ఓ ఎస్బి శ్రీనివాసుల రెడ్డి సూచనల మేరకు నవనరసింహ దేవాలయా లు నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో ఉన్నందున 01.10.2026 నుంచి అహోబిలం అటవీ ప్రాంతంలో వెలసిన దేవాలయ పరిసర ప్రాంతాలలో సంపూర్ణముగా ప్లాస్టిక్ ను నిషేధించడమైనది కావున యాత్రికులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు ప్లాస్టిక్ వాటర్ బాటిల్లు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాస్లులు, ప్లేట్స్,ఇతర సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను అటవీ ప్రాంతంలోకి తీసుకురాకుండా ఉండాలని, వాటి స్థానంలో ప్రత్యామ్నాయం గా విస్తరాకులు, అరిటాకులు, స్టీల్ ప్లేట్లు , స్టీలు గ్లాసులు , నీళ్ళ క్యాన్లు మొదలగునవి వెంట తెచ్చుకోవాలని మరియు అటవీ ప్రాంతంలో మద్యపానం సేవించడం మద్యపానం రవాణా చేయడం నేరము కావున మద్యం సీసాలను పూర్తిగా నిషేధించడమైనది . అటవీ ప్రాంతంలో మద్యం సేవించిన వారిపై అటవీ,వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు మరియు జరిమానా విధించబడును . కావున అహోబిలం అటవీ ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహిత , మద్యపాన రహిత ప్రదేశాలుగా తీర్చిదిద్దడంలో గ్రామ ప్రజలు ,భక్తులు, యాత్రికులు సహకరించిపర్యావరణ పరిరక్షణలో, వన్యప్రాణి సంరక్షణలో తమ వంతు బాధ్యత వహించాలని కోరడమైనది. అహోబిలం సెక్షన్ డిఆర్ఓ శ్రీనివాసుల రెడ్డి వారి ఆధ్వర్యంలో ఎగువ అహోబిలం వెళ్ళు రస్తా నందు అహోబిలం మఠం వారి సహకారం తో ఎగువ అహోబిలం,పావన నరసింహ స్వామి దేవాలయం వెళ్ళు వాహనాలు, భక్తులను తనికి చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తీసివేయడం జరిగినది మరియు ఇందుకు భక్తులు, యాత్రికులు,ప్రజలు సహకరించి పర్యావరణ పరిరక్షణకు, వన్యప్రాణి సంరక్షణకు , దేవాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం లో అటవీ శాఖ వారికి సహకరించవలెను అని కోరడమైనది ప్రణాళిక ప్రకారం అంచలంచెలుగా సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం వైపు అడుగులు. ఇదివరకు స్వచ్ఛ సేవ, స్వచ్ఛ ఆంధ్ర, క్లీన్ ప్లాస్టిక్ వంటి కార్యక్రమాల ద్వారా దేవాలయ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ ని సేకరించి భక్తులకు మరియు యాత్రికులకు ప్లాస్టిక్ నిషేధం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అహోబిలం అటవీ ప్రాంతంలో మార్గము మధ్యమంలో రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ వస్తువులు వేయుటకు చెత్త బుట్టలను ఉంచి యాత్రికులు పారవేసిన ప్లాస్టిక్ వస్తువులను స్వచ్ఛ సేవకులు ద్వారా సేకరించడం జరిగినది. ఎగువ అహోబిలం మరియు పావననరసింహ స్వామి ఆలయ పరిసరప్రాంతంలో ఉన్నటువంటి హోటల్లో మరియు షాపుల యజమానులకు అటవీ శాఖ వారు నోటీసులు ఇచ్చి ప్లాస్టిక్ వస్తువులు అమ్మడం నిషేధించబడినది అని తెలిపి హోటల్ మరియు షాప్ యజమానులు సహకరించ వలసినదిగా కోరడమైనదిఅటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ , మద్యం సీసాలు వినియోగము వలన, వన్యప్రాణుల కు ముప్పు వాటిల్లుతుందని మరియు వణ్యప్రాణుల ఆవాసాలు కలుషితము అవుతున్నందువలన ప్లాస్టిక్ ను మరియు మద్యాన్ని పూర్తిగా నిషేధించడమైనదని నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రేంజ్ ఆఫీసర్ ముత్తుజావలి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ,రుద్రవరం వారు పేర్కొనడమైనది.

## రేణిగుంట మసీదు దారి సమస్యకు శాశ్వత పరిష్కారం...

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కి మైనారిటీల ఘన సత్కారం..**

**రేణిగుంట :** రేణిగుంట పట్టణంలోని మసీదుకు సరైన రహదారి లేక దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న మైనారిటీ సోదరుల కష్టాలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శాశ్వత పరిష్కారం చూపారు.?రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో మైనారిటీ పెద్దలు ఎమ్మెల్యేను కలిసి సమస్యను విన్నవించగా, ఆయన తక్షణమే స్పందించి ల్యాండ్ క్లియరెన్స్ పూర్తి చేయించి రహదారి నిర్మాణానికి మార్గం సుగమం చేశారు. వర్షాకాలంలో తీవ్ర అవస్థలు పడే భక్తులు, వృద్ధుల చిరకాల వాంఛ కొద్ది రోజుల్లోనే నెరవేరడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.?ఈ సందర్భంగా మహబూబ్ బాషా నాయకత్వంలో మైనారిటీ సోదరులందరూ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి, మత సామరస్యానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పేదల మోములో చిరునవ్వులే లక్ష్యం...

**తుమ్మలగుంట పంచాయతీలో ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ...**

**పాల్గొన్న తుడా ఛైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి.**

**వృద్ధులు, దివ్యాంగుల తో ఆప్యాయ పలకరింపులు, సమస్యల పరిశీలన**

**హాజరైన స్థానిక కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు**

**తిరుపతి** రాష్ట్రంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట పంచాయతీ పరిధిలోని ఎల్.ఎస్.నగర్‌లో గురువారం ఉదయం జరిగిన "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టే ముందు తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పింఛన్ల పంపిణీని ప్రారంభించారు.పింఛన్ పంపిణీ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ఆత్మీయంగా ముచ్చటించారు. వారి ఆరోగ్య పరిస్థితులను, జీవన విధానాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఒకటో తారీఖు ఉదయమే ఇంటి గడప వద్దకే పింఛన్ రావడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న తుడా ఛైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తుమ్మలగుంట పంచాయతీ ప్రముఖులు,పంచాయతీ కార్యదర్శి, సచివాలయ, సిబ్బంది, వార్డు వాలంటీర్లు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## యువత వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి:

**తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.**

**తిరుపతి** యువత మత్తు పదార్థాలు, వ్యసనాలకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు , పిలుపునిచ్చారు.గురువారం తిరుపతిలో యువతను మాదకద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా చైతన్యపరిచేందుకు ఉద్దేశించిన 'నషా ముక్త్ యువా ఫర్ వికసిత్ భారత్' ప్రత్యేక అవగాహన పోస్టర్‌ను వారు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానిక ప్రముఖులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రుయా ఆసుపత్రిలో ఘనంగా జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

**"వన్ డ్రాప్ అఫ్ హ్యూమానిటీ గివె బ్లడ్ , సేవ్ లివ్స్ " థీమ్‌తో రక్తదానంపై అవగాహన**

**స్వచ్ఛంద రక్తదానంతో ప్రాణాలు కాపాడాలి..**

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. మనోహర్**

**రక్తదాతలకు ప్రశంసా పత్రాల అందజేత...**

**డి ఎం హెచ్ ఓ డా. వి. బాలకృష్ణ నాయక్**

**తిరుపతి :** తిరుపతి రుయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ( ఎస్ వి వి ఆర్ ఆర్ జి జి హెచ్ ) మోడల్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. మనోహర్ మాట్లాడుతూ, రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, అర్హులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రమాదాలు, శస్త్రచికిత్సలు మరియు తలసేమియా బాధితుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. సేకరించిన రక్తాన్ని పూర్తి నిర్దేశిత పరీక్షల అనంతరమే రోగులకు అందిస్తామని తెలిపారు.?కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ( డి ఎం హెచ్ ఓ ) డా. వి. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ, రక్తదానం గొప్ప సామాజిక సేవ అని పేర్కొంటూ యువత ముందుకు రావాలని కోరారు. అనంతరం రక్తదాతలకు, సహకరించిన సీఐకామ్ సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మోడల్ బ్లడ్ సెంటర్ డా. పి. భార్గవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు సీఐకామ్ , చలమలవాడ ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక వికాసం, శారీరక దృఢత్వం..

**జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు కరకంబాడి క్రీడాకారులు ఎంపిక**

**రేణిగుంట :** క్రీడలతోనే మానసిక వికాసం, శారీరక దృఢత్వం సాధ్యమవుతాయని శ్రీ లక్ష్మీదేవి స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు, పి.డి. చెన్నూరు రెడ్డి కుమార్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి గ్రామపంచాయతీలో శ్రీ లక్ష్మీదేవి స్పోర్ట్స్ అకాడమీని చెన్నూరు రెడ్డప్ప స్థాపించారు. తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ఫిజికల్ డైరెక్టర్ (పి.డి.) గా శిక్షణ పొందిన ఆయన కుమారుడు చెన్నూరు రెడ్డి కుమార్ ప్రస్తుతం అకాడమీ వ్యవహర్తగా బాధ్యతలు నిర్వహిస్తూ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు.?ఇటీవల జరిగిన జంప్ రోప్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలలో అకాడమీ క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి విజయం సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో (అక్టోబర్ 29 - నవంబర్ 01) జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో (నేషనల్ మీట్) వీరు పాల్గొననున్నారు. అండర్-12, అండర్-14 విభాగాల్లో పి. చందు, పి. రామ్‌సాయి, కె. మహేష్ బాబు, డి. హిందూమతి, గగదీప ఈ జాతీయ క్రీడలకు ఎంపికైనట్లు నిర్వహకులు తెలిపారు.?గ్రామీణ, పట్టణ క్రీడాకారులకు వాలీబాల్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, ఖో-ఖో, జంప్ రోప్, అథ్లెటిక్స్‌లో క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో రాణించడం వారి భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని రెడ్డి కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో గెలిచి జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రేమను నిరాకరించిందని యువతి హత్య చేసిన యువకుడు

**భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో జరిగిన నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. జూలూరుపాడు మండలం వెంగన్నపాలెంకి చెందిన యువతి హరిణిని ప్రేమను నిరాకరించిందనే కారణంతో పవన్ కుమార్ హత్య చేసినట్లు డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. యువతి వెంటపడుతూ ఆమెతో మాట్లాడే క్రమంలో బైక్ క్లచ్ వైర్తో హరిణిపై దాడి చేసి హత్య చేసిన నిందితుడు తరువాత అక్కడి నుంచి పరారైయారు, పోలీసులు పవన్ కుమార్ను అదుపులోకి తీసుకున్నారు.

# బిజినెస్

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు..
## మదుపర్ల సంపద రూ.9 లక్షల కోట్లు ఆవిరి..!




దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఫారిన్ ఇన్వెస్టర్స్ పెద్ద ఎత్తున అమ్మకాలకు దిగడంతో సూచీలు కుప్పకూలాయి. దాంతో బీఎస్ఈ సెన్సెక్స్ 1,000 పాయింట్లకుపైగా పతనమైంది. దాంతో ఇటీవలి కాలంలో అత్యంత కనిష్ఠస్థాయి అయిన 71,528 పాయింట్లకు సెన్సెక్స్ సూచీ పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 250 పాయింట్లకుపైగా నష్టపోయి 22,300 స్థాయికి దిగజారింది. ఈ అమ్మకాల ధాటికి కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ సుమారు రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు భారీగా అమ్మకాలకు తెగబడటమే ఈ భారీ పతనానికి ప్రధాన కారణమైంది. బుధవారం ఒక్కరోజే రూ.10 వేల కోట్లకుపైగా విలువైన భారత ఈక్విటీలను విక్రయించిన ఎఫ్ఐఐలు.. గత రెండు సెషన్లలో కలిపి రూ.20,000 కోట్లకుపైగా ఉపసంహరించుకున్నారు. దీనికి తోడు అమెరికా 10 ఏళ్ల ట్రెజరీ బాండ్ ఈల్డ్ 5.3 శాతానికి పెరగడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.96 దాటడం కూడా మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలపై నెలకొన్న అనిశ్చితి, మార్కెట్‌లో పెరుగుతున్న ఒడుదొడుకులు కూడా ఈ నష్టాలకు మరింత ఆజ్యం పోశాయి. అమ్మకాల ఒత్తిడిలో ఆటో మొబైల్, సిమెంట్, మెటల్స్ వంటి రంగాల షేర్లు తీవ్రంగా నష్టపోయాయి. అయితే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతోపాటు కొన్ని ప్రైవేట్ బ్యాంకుల షేర్లు కొంతవరకు నిలదొక్కుకున్నాయి. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడం కూడా మార్కెట్లకు కొంత ఊరటనిచ్చింది.

## ఎగుమతిదారులకు కేంద్రం గుడ్‌న్యూస్!



పశ్చిమాసియాకు ఎగుమతులపై అదనపు బీమా కవరేజీని 2027 మార్చి 31 వరకు పొడిగిస్తున్నట్లు డీజీఎఫ్‌టీ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్) ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (ఈసీజీసీ) నుంచి తీసుకున్న క్రెడిట్ రిస్క్ బీమాకి సంబంధించిన అదనపు కవరేజీ వాస్తవానికి సెప్టెంబర్ 30తో ముగిసింది. సాధారణంగా క్రెడిట్ రిస్కులో 85–90 శాతం వరకు మొత్తానికి ఈసీజీసీ కవరేజీ ఇస్తుంది. అయితే, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 19న ప్రకటించిన 'రిలీఫ్' స్కీము కింద 95 శాతం వరకు పొందవచ్చు. అదనపు కవరేజీకి అయ్యే రుసుముల భారాన్ని కేంద్రం భరిస్తుంది. కాగా, ఎగుమతి సుంకాల రిఫండ్ స్కీమ్ (ఆర్‌వోడీటీఈపీ)ని డిసెంబర్ 31 దాకా మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు డీజీఎఫ్‌టీ తెలిపింది. ఇది కూడా సెప్టెంబర్ 30తో ముగిసింది. స్కీము పొడిగింపును స్వాగతించిన పరిశ్రమ వర్గాలు.. దీన్ని మరింత దీర్ఘకాలం పాటు పెంచాలని కోరాయి. 2021లో ప్రవేశపెట్టిన ఈ స్కీము కింద 0.3––3.9 శాతం వరకు రిఫండ్ లభిస్తుంది. తయారీ, పంపిణీ ప్రక్రియకు సంబంధించి కేంద్రం, రాష్ట్రాల నుంచి రీయింబర్స్‌మెంట్ లభించని సుంకాలు, పన్నులు మొదలైన వాటి భారాన్ని కొంత తగ్గించేందుకు ఇది ఉపయోగపడుతుంది.

# సెప్టెంబర్‌లోనూ కొనసాగిన హవా..
## 24 బిలియన్‌లు దాటిన యూపీఐ పేమెంట్స్..!




దేశంలో 'యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నది. సెప్టెంబర్ నెలలో కూడా యూపీఐ లావాదేవీలు పెద్ద సంఖ్యలో నమోదయ్యాయి. 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గురువారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. సెప్టెంబర్ నెలలో యూపీఐ లావాదేవీల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 23 శాతం పెరిగి 24.07 బిలియన్లకు చేరుకుంది. ఇక లావాదేవీల విలువ 18 శాతం వృద్ధితో రూ.29.37 లక్షల కోట్లుగా నమోదైంది. సెప్టెంబర్‌లో ప్రతిరోజూ సగటున 802 మిలియన్ల లావాదేవీలు జరుగగా వాటి విలువ సుమారు రూ.97,913 కోట్లుగా ఉంది. ఆగస్టు నెలలో నమోదైన 24.51 బిలియన్ల లావాదేవీలతో పోలిస్తే సెప్టెంబర్‌లో స్వల్ప తగ్గుదల కనిపించినా వార్షిక వృద్ధి మాత్రం బలంగా కొనసాగుతున్నది. ఇదే సమయంలో ఐఎంపీఎస్ ద్వారా జరిగిన లావాదేవీల విలువ కూడా 18 శాతం పెరిగి రూ.7.06 లక్షల కోట్లకు చేరింది. ఇదిలావుంటే రూ.2,000 దాటిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4% 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించాలన్న ప్రతిపాదనను వ్యాపారవర్గాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. కేంద్ర సర్కారు తీసుకున్న ఈ నిర్ణయం చిన్న, మధ్యతరహా వ్యాపారులపై భారం మోపుతుందని, డిజిటల్ చెల్లింపుల స్వీకరణను దెబ్బతీస్తుందని వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తంచేశాయి. దీనికి నిరసనగా అక్టోబర్ 2న 'నో యూపీఐ డే' పాటించాలని అఖిల భారత వ్యాపారుల సమాఖ్య సహా పలు సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో చాందినీ చౌక్ ఎంపీ, సీఏఐటీ సెక్రటరీ జనరల్ ప్రవీణ్ ఖండేల్వాల్ నేతృత్వంలోని సుమారు 20 మంది సభ్యుల ప్రతినిధి బృందం ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమైంది. ఈ భేటీ తర్వాత వ్యాపార సంఘాలు తమ నిరసన పిలుపును ఉపసంహరించుకుం టున్నట్లు ప్రకటించాయి. ప్రభుత్వం ఈ విషయంపై స్పష్టతని చ్చింది. ఈ కొత్త ఛార్జీల విధానం కేవలం రూ.2,000 మిం చిన మర్చంట్ (పీ2పీ) లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపింది. దేశంలో జరిగే మొత్తం యూపీఐ మర్చంట్ లావాదే వీలలో 96 శాతానికిపైగా రూ.2,000 లోపే ఉంటున్నాయని, కాబట్టి అత్యధిక శాతం లావాదేవీలపై ఎలాంటి ప్రభావం ఉండదని వివరించింది. అంతేగాక నెలవారీగా రూ.1 లక్షవరకు యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులకు కూడా ఈ ఎండీఆర్ నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టంచేసింది.

# సెప్టెంబర్‌లో భారీగా జీఎస్టీ వసూళ్లు..
## వరుసగా మూడో నెలలో రూ.2 లక్షల కోట్లకు పైనే..!




జీఎస్టీ వసూళ్లు మరోసారి రూ.2 లక్షల కోట్లు దాటాయి. ఇప్పటికే జూలై, ఆగస్టు నెలల్లో రూ.2 లక్షల కోట్లు దాటిన స్థూల జీఎస్టీ కలెక్షన్స్.. సెప్టెంబర్‌లోనూ 14.7 శాతం పెరిగి రూ.2,03,521 కోట్లకు చేరాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో రూ.1,77,173 కోట్లుగా ఉన్న వసూళ్లతో పోలిస్తే ఈసారి గణనీయమైన పెరుగుదల నమోదైంది. వరుసగా మూడో నెలలోనూ జీఎస్టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్లు దాటడం గమనించవలసిన విషయం. ఈ సెప్టెంబర్‌లో కేంద్ర జీఎస్టీ ద్వారా రూ.37,762 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ ద్వారా రూ.45,363 కోట్లు వచ్చాయి. ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ వసూళ్లు రూ.1,20,396 కోట్లుగా నమోదయ్యాయి. సెటిల్‌మెంట్ల తర్వాత నికర జీఎస్టీ ఆదాయం 18.1 శాతం పెరిగి రూ.1,76,520 కోట్లకు చేరింది. దేశీయంగా వసూలైన జీఎస్టీ ఆదాయం కూడా పెరిగింది. సెప్టెంబర్‌లో ఇది 10.1 శాతం వృద్ధితో రూ.1,37,996 కోట్లకు చేరింది. దిగుమతులపై వసూలైన జీఎస్టీ ఆదాయం పెరగడం మొత్తం వసూళ్ల వృద్ధికి దోహదం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు తొలి ఆరు నెలల్లో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.12,46,278 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 11.6 శాతం వృద్ధి నమోదైంది. అక్టోబర్ 7న జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పెద్దగా పన్ను రేట్ల మార్పులు ఉండకపోవచ్చని అధికార వర్గాలు అంటున్నాయి. జీఎస్టీ 2.0 లో భాగంగా ప్రక్రియల సరళీకరణ, ఈ–ఇన్వాయిసింగ్, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ నిబంధనలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే అమలు చేసిన పన్నురేట్ల మార్పులు ఎలా పనిచేస్తున్నాయన్న దాన్ని కూడా జీఎస్టీ కౌన్సిల్ సమీక్షించనుంది.

# 2027 వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల..
## అక్టోబర్ 10న భారత్-పాక్ హైవోల్టేజ్ మ్యాచ్

**2027 క్రికెట్ ప్రపంచ కప్ పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించిన ఐసీసీ**
**దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్త ఆతిథ్యం**
**అక్టోబర్ 7న ఆస్ట్రేలియాతో భారత్ తొలి మ్యాచ్**
**అక్టోబర్ 10న జోహన్నెస్‌బర్గ్‌లో భారత్–పాకిస్థాన్ మెగా ఫైట్**
**ఈసారి సూపర్ 7 ఫేజ్‌తో సరికొత్త ఫార్మాట్‌లో టోర్నమెంట్**




ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐసీసీ పురుషుల క్రికెట్ వన్డే ప్రపంచకప్ 2027 షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) గురువారం విడుదల చేసింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నమెంట్ సరికొత్త ఫార్మాట్‌తో అభిమానులను అలరించనుంది. 2023 ఫైనల్‌కు పునరావృతంగా, అక్టోబర్ 7న కేప్‌టౌన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో భారత్ తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 14 జట్లు పాల్గొంటాయి. అయితే, గ్రూప్ స్టేజ్‌కు మాత్రం 12 జట్లే అర్హత సాధిస్తాయి. ఆతిథ్య దేశాలుగా దక్షిణాఫ్రికా, జింబాబ్వే నేరుగా అర్హత పొందాయి. వీటితో పాటు, 2026 సెప్టెంబర్ 30 నాటికి ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్–8లో నిలిచిన జట్లు కూడా నేరుగా క్వాలిఫై అవుతాయి. దీంతో మొత్తం 10 జట్లు ఖరారవుతాయి. మిగిలిన రెండు స్థానాల కోసం క్వాలిఫయర్ టోర్నమెంట్ నిర్వహిస్తారు. ఈ క్వాలిఫయర్‌లో గెలిచిన జట్టు నేరుగా గ్రూప్ స్టేజ్‌కు చేరుకుంటుంది. ఇక క్వాలిఫయర్‌లో 2, 3, 4 స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య 'సూపర్ సిరీస్' జరుగుతుంది. ఈ మూడు జట్ల మధ్య జరిగే రౌండ్ రాబిన్ మ్యాచ్‌ల తర్వాత, అగ్రస్థానంలో నిలిచిన జట్టు గ్రూప్ స్టేజ్‌లో చివరిదైన 12వ జట్టుగా అర్హత సాధిస్తుంది. క్వాలిఫయర్స్‌లో ఓడిపోయిన మిగతా రెండు జట్లు టోర్నీ నుంచి నిష్క్రమిస్తాయి.

### గ్రూప్ స్టేజ్ నుంచి సూపర్ 7 వరకు..

గ్రూప్ స్టేజ్‌లో మొత్తం 12 జట్లను ఆరు చొప్పున రెండు గ్రూపులుగా (గ్రూప్ ఏ, గ్రూప్ బీ) విభజిస్తారు. ప్రతి జట్టు తమ గ్రూపులోని మిగతా ఐదు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. గ్రూప్ దశ ముగిసేసరికి, రెండు గ్రూపులలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు (3o3=6) నేరుగా తదుపరి దశ అయిన 'సూపర్ 7'కు అర్హత సాధిస్తాయి. ఇక ఏడో జట్టు ఎంపిక ఆసక్తికరంగా ఉంటుంది. రెండు గ్రూపుల్లో నాలుగో స్థానంలో నిలిచిన జట్లను పోలుస్తారు. ఈ రెండింటిలో ఏ జట్టుకు ఎక్కువ పాయింట్లు ఉంటే, ఆ జట్టు ఏడో బెర్తును దక్కించుకుంటుంది. పాయింట్లు సమానంగా ఉంటే నెట్ రన్ రేట్ ఆధారంగా నిర్ణయిస్తారు. అంటే, గ్రూపులో నాలుగో స్థానంలో ఉన్నా టోర్నీలో ముందడుగు వేసే అవకాశం ఉంటుంది.

### ఏమిటీ 'సూపర్ 7'.. ప్రీ–సీడింగ్ అంటే ఏమిటి?

గ్రూప్ దశ ముగిశాక, ప్రతి గ్రూప్‌లోని టాప్–3 జట్లు, నాలుగో స్థానంలో నిలిచి రెండు గ్రూపుల్లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన ఒక జట్టుతో కలిపి మొత్తం ఏడు జట్లు 'సూపర్ 7' దశకు చేరుకుంటాయి. ఇదే ఈ వరల్డ్ కప్‌లో సరికొత్త ప్రయోగం. గ్రూప్ స్టేజ్ నుంచి వచ్చిన ఏడు జట్లు ఈ దశలో పోటీపడతాయి. ముఖ్యంగా, గ్రూప్ స్టేజ్‌లో సాధించిన పాయింట్లను ఇక్కడ పరిగణనలోకి తీసుకోరు. ప్రతి జట్టు సున్నా పాయింట్లతో ఈ దశను ప్రారంభిస్తుంది. సూపర్ 7లో ప్రతి జట్టు మిగిలిన ఆరు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. అభిమానులకు, ప్రసారదారులకు సౌలభ్యం కోసం ఐసీసీ 'ప్రీ–సీడింగ్' విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం, కొన్ని అగ్ర జట్లకు ముందుగానే సీడింగ్ కేటాయించారు (ఉదాహరణకు, ఇండియాకు ౹ా1, ఆస్ట్రేలియాకు ౹ా2, పాకిస్థాన్‌కు ౹ా3). ఒకవేళ ఈ జట్లు సూపర్ 7కు అర్హత సాధిస్తే, వారికి కేటాయించిన సీడింగ్ ప్రకారమే మ్యాచ్‌లు జరుగుతాయి. ఒకవేళ సీడింగ్ ఉన్న జట్టు అర్హత సాధించలేకపోయి, ఆ స్థానంలో మరో జట్టు (సీడింగ్ లేనిది) వస్తే, ఆ కొత్త జట్టుకు పాత జట్టు సీడింగ్ వర్తిస్తుంది. దీనివల్ల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు లేకుండా మ్యాచ్‌లు సజావుగా సాగుతాయి.

### సెమీ–ఫైనల్స్ మరియు ఫైనల్

సూపర్ 7 దశ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో టాప్–4లో నిలిచిన జట్లు సెమీ–ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. మొదటి స్థానంలోని జట్టు నాలుగో స్థానంలోని జట్టుతో ఒక సెమీస్‌లో, రెండు–మూడు స్థానాల్లోని జట్లు మరో సెమీస్‌లో తలపడతాయి. సెమీ ఫైనల్స్‌లో గెలిచిన రెండు జట్లు ఫైనల్‌లో ప్రపంచ విజేతగా నిలిచేందుకు పోటీపడతాయి. సెమీస్, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే కూడా ఉంటుంది. ఈ కొత్త ఫార్మాట్ టోర్నీకి మరింత ఉత్కంఠను జోడిస్తుందని ఐసీసీ ఆశిస్తోంది.

### కీలక మ్యాచ్‌లు, నాకౌట్ దశ

క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసే భారత్–పాకిస్థాన్ హై–వోల్టేజ్ మ్యాచ్ అక్టోబర్ 10న జోహన్నెస్‌బర్గ్‌లో జరగనుంది. ఆతిథ్య జట్లైన దక్షిణాఫ్రికా అక్టోబర్ 9న న్యూజిలాండ్‌తో, జింబాబ్వే అక్టోబర్ 11న ఆఫ్ఘనిస్థాన్‌తో తమ ప్రస్థానాన్ని ప్రారంభిస్తాయి. తొలి సెమీఫైనల్ నవంబర్ 17న కేప్‌టౌన్‌లో, రెండో సెమీఫైనల్ నవంబర్ 18న ష్వానేలో జరుగుతాయి. ఇక, విశ్వవిజేతను తేల్చే ఫైనల్ మ్యాచ్ నవంబర్ 21న జోహన్నెస్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో జరగనుంది. సెమీస్, ఫైనల్స్‌కు రిజర్వ్ డేలను కూడా కేటాయించారు. ఈ షెడ్యూల్ ప్రకటనపై ఐసీసీ ఛైర్మన్ జై షా మాట్లాడుతూ, "ఈ షెడ్యూల్ ప్రకటన, టికెట్ల కేటాయింపు ప్రారంభం కావడం టోర్నమెంట్ సన్నాహాల్లో కీలక మైలురాళు ‚. మూడు దేశాలు క్రికెట్ అభిమానులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తాయని ఆశిస్తున్నాం," అని తెలిపారు.

# స్పోర్ట్స్

## హైవోల్టేజ్ గేమ్‌లో నెగ్గిన ఇండియా..
## హాకీ సెమీస్‌లో పాక్‌పై విక్టరీ



**కాకామిఘర:** డిఫెండింగ్ చాంపియన్స్ ఇండియా .. ఏషియన్ గేమ్స్ పురుషుల హాకీ ఫైనల్లోకి ప్రవేశించింది. ఇవాళ జరిగిన సెమీఫైనల్లో ఇండియా 4–3 గోల్స్ తేడాతో ప్రత్యర్థి పాకిస్థాన్‌పై విజయం సాధించింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ 5, 13వ నిమిషాల్లో వచ్చిన రెండు పెనాల్టీ కార్నర్లను అద్భుతంగా గోల్స్‌గా మలిచాడు. ఇక ఆట 23వ నిమిషంలో సుఖ్‌జీత్ సింగ్ ఓ గోల్ చేశాడు. ఆట చివరి నిమిషాల్లో అభిషేక్ ఫీల్డ్ విన్నింగ్ గోల్ చేసి భారత బృందంలో ఆశలు రేపాడు. పాకిస్థాన్ జట్టు తరపున అబూ మహమూద్ 30వ నిమిషంలో, హనన్ షాహిద్ 45వ నిమిషంలో వాహిద్ రాణా 49వ నిమిషంలో గోల్స్ చేశారు. సెమీస్ మ్యాచ్‌లో ఆరంభం నుంచి ఇండియా ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్, సుఖ్‌జీత్‌లు ప్రారంభంలోనే గోల్స్ చేయడంతో పాక్ టెన్షన్‌లో పడింది. కానీ సెకండ్ ఆఫ్‌లో అనూహ్య రీతిలో పాకిస్థాన్ పుంజుకుని .. ఇండియాను కొంత ఆందోళనకు గురి చేసింది. అయితే చివరి నిమిషాల్లో అభిషేక్ ఇండియాను ఓటమి నుంచి తప్పించాడు. సెకండ్ హాఫ్‌లో పాక్ ఫార్వర్డ్ ఆటగాళ్లు దూకుడు గేమ్‌ను ప్రదర్శించారు.ఆట 5వ నిమిషంలోనే హర్మన్‌ప్రీత్ తన పవర్‌ఫుల్ డ్రాగ్ ఫ్లిక్‌తో గోల్ చేశాడు. ఇండియాకు ఫస్ట్ లీడ్ ఇచ్చాడు. ఆ తర్వాత 13వ నిమిషంలో మరో గోల్ చేసి ఇండియాను ఆధిక్యంలో నిలిపాడు. ఇండియా అటాకింగ్ గేమ్ ఆడడంతో.. ఫస్ట్ క్వార్టర్‌లో పాకిస్థాన్ ఆ ధాటిని తట్టుకోలేకపోయింది. 23వ నిమిషంలో సుఖ్‌జీత్ గోల్ కొట్టడంతో ఇండియాకు 3–0 లీడ్ వచ్చింది. కానీ హాఫ్ టైంకు 35 సెకండ్ల ముందు పాకిస్థాన్‌కు పెనాల్టీ కార్నర్‌తో గోల్ వచ్చింది. రెండో హాఫ్‌లో 3–1 తేడాతో వెనుకబడ్డ పాకిస్థాన్.. దూకుడు గేమ్ ఆడింది. 49వ నిమిషంలో హనన్ ఈక్వలైజర్ గోల్ చేసి 3–3తో ఆటపై ఆసక్తిని పెంచాడు. ఇక షూటౌట్ తప్పదు అనుకున్న సమయంలో.. ఆట ముగియడానికి 45 సెకండ్ల ముందు అభిషేక్ గోల్ చేసి పాకిస్థాన్‌ను స్టన్ చేశాడు. దక్షిణ కొరియా, మలేషియా మధ్య జరిగిన మ్యాచ్‌లో గెలిచిన జట్టుతో ఇండియా ఫైనల్లో గోల్డ్ మెడల్ కోసం పోటీపడనున్నది.



# టాలీవుడ్ మూవీ కుకూన్స్.. పోస్టర్ రిలీజ్

జగన్ జోగిరాజ్, సాగర్ కిరణ్, వికాస్ చైతన్య, సంగన దుగ్గు, సురభి దీప్తి, దీప్తి పద్మనిమ్మనగోటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కుకూన్స్". ఈ చిత్రాన్ని న్యూ వేవ్ పిక్చర్స్, ఎం ఆర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సుకేశ్ పొట్ల, మమత రెడ్డి కాసం, మహేశ్ గౌరి నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు మహేశ్ గౌరి దర్శకత్వం వహిస్తున్నారు . ఈ మూవీని యూత్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ..'కుకూన్స్ సినిమా పోస్టర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ కొత్తగా ఆకట్టుకుంది. డైరెక్టర్ మహేశ్ గౌరి సరికొత్త ఆలోచనలు ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. టైటిల్ కూడా చాలా బాగుంది. ఈ సినిమాలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్ చేసిన వికాస్ గతంలో డ్రామా జూనియర్స్ ప్రోగ్రాంకు మెంటార్‌గా పనిచేశారు. ఇప్పుడీ చిత్రంతో నటుడిగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జగన్, సాగర్, వికాస్‌తో పాటు మిగతా టీమ్ అందరికీ నా బెస్ట్ విషెస్' తెలిపారు. ఈ సినిమాకు బీఎన్ ఆదిత్య సంగీతమందిస్తున్నారు.

# రవితేజ-వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో రానున్న చిత్రం.. ఆ టైటిల్ ఫిక్స్ చేశారంటూ ప్రచారం!



మాస్ మహారాజ రవితేజ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల ఆయన నటించిన 'ఇరుముడి' సినిమాతో భారీ విజయాన్ని అందుకోవడంతో మరోసారి ఫుల్ ఫామ్‌లోకి వచ్చారు. ఈ విజయంతో రవితేజ తదుపరి సినిమాలపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ముఖ్యంగా ఆయన లైనప్‌లో ఉన్న యువ దర్శకుల సినిమాలపై ఇప్పుడు ఇండస్ట్రీలోనూ చర్చ జరుగుతోంది.రవితేజ చేయబోయే సినిమాల జాబితాలో దర్శకుడు వివేక్ ఆత్రేయ ప్రాజెక్ట్ కూడా ఉన్న విషయం తెలిసిందే. విభిన్నమైన కథలను తనదైన శైలిలో తెరకెక్కించే దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయ.. ఈసారి రవితేజతో ఓ ఆసక్తికరమైన కథను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. రవితేజ--వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ సినిమా హారర్ కామెడీ థ్రిల్లర్‌గా ఉండనున్నట్టు సమాచారం. రవితేజ మాస్ ఇమేజ్‌కు, వివేక్ ఆత్రేయ టేకింగ్‌కు భిన్నమైన కథనం తోడైతే సినిమా ఆసక్తికరంగా ఉండొచ్చనే అంచనాలు ఇప్పటికే మొదలయ్యాయి.ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ హారర్ ఎంటర్‌టైనర్‌కు 'తులా భారం' అనే టైటిల్‌ను మేకర్స్ పరిశీలించి, ఖరారు చేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ టైటిల్‌పై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇప్పటికే దర్శకుడు వివేక్ ఆత్రేయ ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌ను పూర్తి చేసినట్టు సమాచారం. కథ, కథనంపై పూర్తి క్లారిటీతో ఉన్న దర్శకుడు.. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌ను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే దసరా సమయానికి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే షూటింగ్ ప్రారంభ తేదీ, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు, నిర్మాణ సంస్థ వంటి వివరాలపై ఇంకా అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. రవితేజ ఇప్పటివరకు మాస్, యాక్షన్, కామెడీతో పాటు విభిన్నమైన కథల్లోనూ నటించారు. ఇప్పుడు వివేక్ ఆత్రేయతో చేయబోయే సినిమా హారర్ కామెడీ థ్రిల్లర్ కావడం ఆసక్తిని పెంచుతోంది. ఈ జానర్‌లో రవితేజ కామెడీ టైమింగ్, మాస్ ఎనర్జీని దర్శకుడు వివేక్ ఆత్రేయ ఎలా ఉపయోగించుకోబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం 'తులా భారం' అనే టైటిల్‌కు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారుతోంది.



# ఓటీటీలోకి సుమంత్ 'మహేంద్రగిరి వారాహి'..

లటాలీవుడ్ ప్రయోగాత్మక నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో సుమంత్, సెకండ్ ఇన్నింగ్స్‌లో విభిన్న కథాంశాలతో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మహేంద్రగిరి వారాహి' ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌పై ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా థియేటర్లలో డీసెంట్ రన్‌ను పూర్తి చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద పలకరించిన ఈ సినిమా తాజాగా ఓటీటీ రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుని డిజిటల్ ప్రేక్షకులను పలకరించేందుకు వస్తోంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకోగా, రేపు అక్టోబర్ 2వ తేదీ నుంచి ఈ చిత్రం ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానున్నట్లు అధికారికంగా కన్ఫర్మ్ చేశారు. ఈ సినిమాలో సుమంత్ సరసన టాలెంటెడ్ నటి ఐశ్వర్య రాజేష్ కథానాయికగా నటించగా, 'టిల్లు' ఫేమ్ సిద్ధు జొన్నలగడ్డ సైతం కీలక పాత్రలో కనిపించి సినిమాపై ఆసక్తిని పెంచారు. బ్రిడ్జ్ ఫిలిమ్స్ మరియు రాజా శ్యామల ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై నిర్మితమైన ఈ చిత్రం, కేవలం తెలుగులోనే కాకుండా పలు పాన్ ఇండియా భాషల్లో ఏకకాలంలో స్ట్రీమింగ్ కానుంది. థియేటర్లలో ఈ సినిమాను చూడలేకపోయిన ప్రేక్షకులు లేదా ఓటీటీలో కొత్త సినిమాల కోసం ఎదురుచూసే సినీ ప్రియులు రేపటి నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ డివోషనల్ థ్రిల్లర్ అనుభూతిని ఆస్వాదించవచ్చు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512